




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 111 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 13 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### తెలంగాణా ప్రాజెక్టులను

# నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తి దాయక ప్రాజెక్టు అని చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి మిగతా .. 2లో..

### మన జెన్‌జీలో

## చాలా క్రియేటివిటీ ఉంది : ప్రధాని మోదీ



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మన జెన్‌జీ తరం సృజనాత్మకతతో నిండి ఉందని ప్రధాని మోదీ(గావీ వీశీఎఱ) అన్నారు. వినూత్న ఆలోచనలు, లక్ష్యాలు, ఉత్సాహంతో దేశ నిర్మాణంలో ముందువరుసలో ఉందని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ విదేశాల నుంచి వచ్చిన యువతతో ముచ్చటించారు. వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొంది.. 'వీబీవైఎల్‌డీ' వేదికను స్థాపించినట్లు చెప్పారు. "యువత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది. ఈ క్రమంలోనే దేశంలో స్టార్టప్ విప్లవం ఊపందుకుంది. నూతన ఆలోచనలు, సంకల్పంతో దేశ నిర్మాణంలో యువశక్తి ముందుంది. సంస్కృతి, కంటెంట్, సృజనాత్మకతపై ఆధారపడిన 'ఆరెంజ్ ఎకానమీ'లో దేశం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది. గత దశాబ్ద కాలంలో ప్రారంభించిన సంస్కరణల పరంపర.. ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా మిగతా .. 2లో..

### తొక్కిసలాటతో టీవీకేకు

## సంబంధం లేదు: సీబీఐతో విజయ్



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కరూర్ తొక్కిసలాట ఘటనలో సీబీఐ ముందు హాజరైన తమిళ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ తొలిరోజు విచారణ ముగిసింది. పొంగల్ తర్వాత ఆయన్ను మరోసారి ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. తొలి రోజు సుమారు ఆరు గంటలకు పైగా అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాట మిగతా .. 2లో..

### డేటా మిస్‌మ్యాచ్..

## నిజమైన ఓటర్లకు తిప్పలు

### సీఈసీకి మమతా బెనర్జీ లేఖ



**కోల్‌కతా, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ ప్రక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్‌ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. "కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ ప్రక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను మిగతా .. 2లో..

### షిర్డీ సాయినాథుడ్ని దర్శించుకున్న

## మంత్రి లోకేష్ దంపతులు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** శిర్డీలోని సాయినాథుడ్ని ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు. సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.

### చలానా పడిన వెంటనే..

## ఖాతా నుంచి చెల్లింపు జరగాలి

### తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. "వాహనంపై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలి" అని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. "సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ మిగతా .. 2లో..

## భారత్ తర్వాతే ఎవరైనా..

### మిత్రులన్నాక విభేదాలు సహజమే
### అమెరికా రాయబారి కీలక వ్యాఖ్యలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాకు భారత్ అత్యంత కీలక భాగస్వామి అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. భారత్‌కు అమెరికా రాయబారిగా సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గోర్ మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య స్నేహ బంధం

## ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల వేళ.. ఇరాన్ రివర్స్ గేమ్

**టెహ్రాన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్థిక సంక్షోభంతో ఇరాన్‌లో ఆందోళనలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో ఇప్పటి వరకు 500 మందికిపైగా మృతి చెందారు. ఈ క్రమంలోనే తాజాగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రభుత్వ అనుకూల ప్రదర్శనలు మొదలయ్యాయి. తమ బలాన్ని ప్రదర్శించేందుకు ఇరాన్ ప్రభుత్వం సోమవారం లక్షల మంది ప్రభుత్వ మద్దతుదారులను వీధుల్లోకి సమీకరించింది. టెహ్రాన్‌లోని ఎంఘెలాబ్ స్క్వేర్ వద్ద వేల మంది ప్రదర్శనకారులు గుమిగూడారు. దేశాధ్యక్షుడు పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తదితరులూ ఇందులో భాగమయ్యారు. జాహెదాన్, కెర్మన్, రష్త్ మిగతా .. 2లో..



### ప్రభుత్వ ఆసుపత్రిలో

## మున్సిపల్ కమిషనర్ సతీమణి ప్రసవం



**కరీంనగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** కరీంనగర్ మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో నగర మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సతీమణి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. కొద్దిరోజులుగా మాతా, శిశు ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటున్నారు. మొదటి కాన్పు కోసం ఆదివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో మిగతా .. 2లో..

## సీఎం రేవంత్‌రెడ్డి మాటకారి : బండి సంజయ్



**సిరిసిల్ల (విద్యానగర్), విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటకారి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో సోమవారం భాజపా జెండా ఆవిష్కరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించారే తప్ప వారిపట్ల ప్రేమ లేదన్నారు. రాష్ట్రంలో 6 డీఏలు ఇవ్వకుండా మిగతా .. 2లో..

## వచ్చే నెలలో పెళ్లి.. అమెరికా నిర్బంధంలో భారతీయ నేవీ అధికారి

**విశ్వం వాయిస్ న్యూస్ :** రష్యా జెండాతో వెళ్తున్న వెనెజువెలా 'మ్యారినెరా' నౌకతో పాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే. మ్యారినెరా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా ఇప్పటికే వెల్లడించింది. వారు హిమాచల్ ప్రదేశ్, కేరళ, గోవాకు చెందినవారు కాగా.. హిమాచల్‌ప్రదేశ్‌లోని పాలంపూర్‌కు చెందిన రక్షిత్ చౌహాన్ మర్చంట్ నేవీ ఆఫీసర్. వచ్చే నెల ఆయన వివాహం జరగాల్సి ఉంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మిగతా .. 2లో..



(మొదటిపేజీ తరువాయి)

# తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

**మన జెన్‌జీలో**

# చాలా క్రియేటివిటీ ఉంది : ప్రధాని మోదీ

మారింది. వీటన్నింటికీ కేంద్ర బిందువు యువతే" అని ప్రధాని మోదీ అన్నారు.

**వందేభారత్ స్లీపర్ ఛార్జీలు ఖరారు.. నో వెయిటింగ్ లిస్ట్!**

'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ల అనేది దేశ యువతకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి రూపొందించిన ఒక వేదిక. ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించిన వీబీవైఎల్‌డీ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 50 లక్షల మందికిపైగా యువత పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో**

# మున్సిపల్ కమిషనర్ సతీమణి ప్రసవం

అడ్మిట్ కాగా.. పరీక్షించిన వైద్యులు ఉమ్మనీరు తగ్గడంతో సోమవారం మధ్యాహ్నం శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేశారు. ఆడబిడ్డ పుట్టిందని, తల్లీబిడ్డ ఆరోగ్యం బాగుందని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు పొంది ఆదర్శంగా నిలిచిన మున్సిపల్ కమిషనర్ దంపతులను జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి అభినందించారు.

**డేటా మిస్‌మ్యాచ్..**

# నిజమైన ఓటర్లకు తిప్పలు

విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

**వందేభారత్ స్లీపర్ ఛార్జీలు ఖరారు.. నో వెయిటింగ్ లిస్ట్!**

ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ ప్రక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోంది" అని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# భారత్ తర్వాతే ఎవరైనా..

నిజమైందేనన్నారు. "భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశం. మా రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం అనేది చాలా కీలకం. వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. భద్రత, సాంకేతికత, ఆరోగ్యం, ఇంధనం వంటి రంగాల్లోనూ రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుంది. మాకు భారత్ తర్వాతే ఎవరైనా" అని సెర్గియో గోర్ తెలిపారు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన జనవరి 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్-మోదీ స్నేహబంధం గురించి మాట్లాడుతూ.. "నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే. వాటిని పరిష్కరించుకుని ముందుకుసాగేందుకే వారు ప్రయత్నిస్తారు" అని అన్నారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇక, సిలికాన్ సరఫరా కోసం అగ్రరాజ్యం నేతృత్వంలో ఏర్పాటైన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు అమెరికా రాయబారి వెల్లడించారు.

# ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల వేళ.. ఇరాన్ రివర్స్ గేమ్

తదితర ప్రాంతాల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. దీనికి సంబంధించిన దృశ్యాలను ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. 'అమెరికన్- ఇజ్రాయెల్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇరాన్ తిరుగుబాటు'గా ఈ ప్రదర్శనలను పేర్కొంది. తమ దేశంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని అబ్బాస్ అరాఘ్చి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

**బయటకు వెళ్లొద్దు..: విక్రమ్ మిస్రీ**

ఇరాన్ పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. "ఇరాన్‌లో ప్రవాస భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. స్థానికంగా ఆంక్షలు ఉన్నప్పటికీ.. రాయబార కార్యాలయం విద్యార్థులను సంప్రదించగలిగింది. వారందరూ క్షేమంగా ఉన్నారని, ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని గుర్తించింది. భారత పౌరులు బయటకు వెళ్లొద్దని, అల్లర్లలో చిక్కుకోవద్దని సలహా ఇచ్చాం" అని మీడియా సమావేశంలో చెప్పారు.

**చలానా పడిన వెంటనే..**

# ఖాతా నుంచి చెల్లింపు జరగాలి

నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది"అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ ఉద్యమంలో అందరూ పాల్గొనాలి: డీజీపీ శివధర్‌రెడ్డి

ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి మాటకారి : బండి సంజయ్

పెండింగ్‌లో ఉంటే ఆ రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లేనన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని అంగీకరించాలన్నారు. ఈ అంశంపై ఎవరైనా కోర్టుకి వెళ్తే ప్రభుత్వానికి చాలా కష్టమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4వేలు పింఛన్, నిరుద్యోగులకు రూ.4వేలు అందిస్తున్నారా అని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో ఒకరికైనా ఇల్లు అందించారా అని ప్రశ్నించారు. రూ.5వేలు అందించి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలోనూ ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో లేదని, కేంద్రంలో ఒక్క ఎంపీ సైతం గెలవలేదని.. ఆ పార్టీకి ఓట్లేస్తే డ్రైనేజీలో పడ్డట్లేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోతే ఐదేళ్ల నరకం తప్పదన్నారు.

# వచ్చే నెలలో పెళ్లి.. అమెరికా నిర్బంధంలో భారతీయ నేవీ అధికారి

చౌహాన్‌ను రష్యా సంస్థ తొలిసారి సముద్రంపై విధులకు పంపింది. అది కూడా వెనెజువెలాకు. జనవరి ఏడున చివరిసారి చౌహాన్‌తో మాట్లాడామని ఆయన కుటుంబం వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా దళాలు నౌకను సీజ్ చేశాయి. "మా కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడండి" అని రక్షిత్ తల్లి రీతాదేవి ప్రధాని మోదీని అభ్యర్థించారు. ఫిబ్రవరి 19న తన కొడుకు వివాహాన్ని నిశ్చయించామని చెప్పారు. "రక్షిత్ 2025లో రష్యా సంస్థలో మర్చంట్ నేవీ ఆఫీసర్‌గా చేరాడు. కొన్నిరోజుల క్రితం చివరిసారి మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందన్నాడు. వెనెజువెలాలో అమెరికా మిలిటరీ చర్య కారణంగా వెంటనే ఆ దేశం నుంచి తిరిగిరావాలని రష్యా సంస్థ సూచించినట్లు చెప్పాడు. ఇంతలో తమ కుమారుడు ఉన్న షిప్ సీజ్ అయిందని జనవరి 10న మాకు తెలిసింది" అని చౌహాన్ తండ్రి వెల్లడించారు. ఈ పరిణామాలపై ఇప్పటికే విదేశాంగ శాఖ స్పందించింది. అందులో ఉన్న భారతీయుల వివరాలను నిర్ధరిస్తున్నట్లు చెప్పారు. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఉక్రెయిన్, జార్జియా, రష్యన్ పౌరులు ఉన్నట్లు సమాచారం.

**తొక్కిసలాటతో టీవీకేకు**

# సంబంధం లేదు: సీబీఐతో విజయ్

ఘటనకు టీవీకేకు సంబంధం లేదని విచారణ సందర్భంగా అధికారులతో విజయ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. "తొక్కిసలాట ఘటనకు టీవీకేకు ఎలాంటి సంబంధమూ లేదు. పరిస్థితి చేయి దాటిపోకూడదన్న ఉద్దేశంతో నేను వెళ్లిపోయా" అని విజయ్ సీబీఐతో చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇదే వ్యవహారంపై పార్టీ కార్యకర్తలను సీబీఐ ప్రశ్నించినప్పుడు.. వారు కూడా ఇదే తరహా సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. విజయ్ నుంచి మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి ఉండగా.. పొంగల్ సందర్భంగా విరామం ఇవ్వాలని విజయ్ కోరినట్లు సమాచారం. దీంతో పండగ తర్వాత మరోసారి విచారించనున్నారు. విజయ్ రాక నేపథ్యంలో సీబీఐ కార్యాలయం ఎదుట నటుడి చిత్రపటాలతో అభిమానులు గుమిగూడడం కనిపించింది. గతేడాది సెప్టెంబరు 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఘటన జరిగిన ప్రాంతాన్ని దర్యాప్తు సంస్థ అధికారులు పరిశీలించి పలు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల విజయ్‌కు సీబీఐ సమన్లు ఇచ్చింది. అనుకున్న సమయానికన్నా విజయ్ ఆలస్యంగా రావడం వల్లే తొక్కిసలాటకు దారితీసిందని తమిళనాడు పోలీసులు పేర్కొనగా.. ఇదంతా డీఎంకే కుట్ర అంటూ విజయ్ ఆ ఆరోపణలను కొట్టిపారేశారు.

# ఫిబ్రవరి 1 ఎంతో ప్రత్యేకం..

## ఒకవైపు బడ్జెట్.. మరోవైపు ఆదివారం! స్టాక్ మార్కెట్ పరిస్థితి ఏంటంటే..?




ఫిబ్రవరి 1, 2026-27 కేంద్ర బడ్జెట్ ఆదివారం సమర్పణకు సిద్ధమవుతోంది. సాధారణంగా సెలవు దినం కావడంతో, స్టాక్ మార్కెట్ బడ్జెట్ రోజు ట్రేడింగ్ కోసం తెరుచు కుంటుందా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. బడ్జెట్ ప్రకటనలు నిఫ్టీ, సెన్సెక్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతాయి కాబట్టి, చీూజు ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. ఫిబ్రవరి 1 భారత ఆర్థిక వ్యవస్థకు, స్టాక్ మార్కెట్‌కు కీలకమైన రోజుగా మారబోతోంది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2026-27 సమర్పణ తేదీని పార్లమెంటు ఆమోదించింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము ఆమోదం పొందిన తరువాత, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈసారి ఈ తేదీతో ఒక సమస్య ఉంది. అదేంటంటే.. ఫిబ్రవరి 1 ఆదివారం. సాధారణంగా స్టాక్ మార్కెట్ ఆదివారాల్లో బంద్ ఉంటుంది. కానీ బడ్జెట్ వంటి ప్రధాన కార్యక్రమంలో మార్కెట్ బంద్ ఉంటే పెట్టుబడిదారులు తట్టుకోవడం కష్టంగా భావిస్తున్నారు. దీంతో ఆ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ కోసం తెరుస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

**ఎన్ఎస్ఇ నిర్ణయుం కీలకం..**

బడ్జెట్ దినోత్సవం, స్టాక్ మార్కెట్ కదలికలు విడదీయరాని విధంగా ముడిపడి ఉన్నాయి. బడ్జెట్ ప్రసంగం సమయంలో ప్రతి ప్రకటన నిఫ్టీ, సెన్సెక్స్‌లలో హెచ్చుతగ్గులను చూస్తుంది. ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో మార్కెట్ ఉత్కంఠ మరింత తీవ్రమవుతుంది. సాధారణంగా దీూజు, చీూజులు ఆదివారాల్లో మూసివేస్తారు. కానీ ఈ సందర్భం ప్రత్యేకమైనది. డిసెంబర్ 2025లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బడ్జెట్ రోజైన ఆదివారం ట్రేడింగ్ ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్లు సూచిస్తూ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఈ నిర్ణయం ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన, సాంకేతిక సన్నాహాలపై ఆధారపడి ఉంటుందని ఎక్స్ఛేంజ్ స్పష్టం చేసింది. ఇప్పుడు ప్రభుత్వం తేదీని ఖరారు చేసినందున, చీూజు, దీూజు త్వరలో ఈ విషయంపై తమ తుది వైఖరిని స్పష్టం చేస్తాయని భావిస్తున్నారు. సాధారణంగా దీూజు కూడా చీూజు మాదిరిగానే నిర్ణయం తీసుకుంటుంది.


**26 సంవత్సరాల తర్వాత..**

సెలవు దినాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. మోడీ ప్రభుత్వంలోని మునుపటి హయాంలో కూడా శనివారాల్లో బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 2015లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శనివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు, గత సంవత్సరం కూడా శనివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఆదివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చాలా అరుదైన సంఘటన. దాదాపు 26 సంవత్సరాల తర్వాత ఈ యాదృచ్ఛికం జరిగింది. గతంలో 2000 సంవత్సరంలో ఆదివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

**బంగారాన్ని తలదన్నేలా పెరుగుతున్న**

# మరో లోహం ధరలు...

## ఆల్ టైం రికార్డ్ స్థాయికి హైక్.. ఇప్పట్లో నో బ్రేక్..




అంతర్జాతీయంగా కాపర్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా జీవితకాల గరిష్ట రికార్డులను నమోదు చేసింది. అంతర్జాతీయంగా రాగికి డిమాండ్ పెరుగుతుండటం, ఉత్పత్తి తగ్గడమే దీనికి కారణంగా మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో వీటి ధరలు మరింతగా పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన గరిష్ట స్థాయిని దాటి పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో గోల్డ్ రేట్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోల్డ్, సిల్వర్ ధరలు పెరగుతుండటంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. పెట్టుబడి పెట్టేందుకు ఇతర ఆప్షన్లను చూసుకుంటున్నారు. దీంతో కాపర్ వైపు ఎక్కువమంది దృష్టి పెడుతున్నారు. ఇందులోకి పెట్టుబడులు పెరగడంతో బంగారం, వెండితో సమానంగా కాపర్ రేట్లు ఆమాంతం పెరుగుతున్నాయి. రాగి ధరలు తమ ర్యాలీని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ ధరలు ఆల్ టై రికార్డు స్థాయి సృష్టించాయి. తాజాగా మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్‌లో ఫ్యూచర్ కాంట్రాక్ట్‌లో 1.30 శాతంకిపైగా పెరిగి కిలోకు రూ.1,330.45 వద్ద ట్రేడయ్యాయి. ఇది అత్యధిక గరిష్ట స్థాయిగా చెబుతున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు**

రూ.913.70 కనిష్ట స్థాయి నుంచి నాటకీయ పరిణామాల మధ్య పెరుగుతూ తాజాగా రూ.1392.95కు పెరిగి జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. డిసెంబర్ ప్రారంభం నుంచి రాగి ధర ఊపందుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా కాపర్ ధర టన్నుకు 13 వేల కంటే ఎక్కువకు చేరుకుని రికార్డ్ సృష్టించడానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా సరఫరా తగ్గడం ఒక కారణంగా కనిపిస్తుండగా.. ఇక ఎలక్ట్రిక్ రంగం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ డేటా సెంటర్లు, గ్రిడ్ అప్ గ్రేడ్‌ల నుంచి డిమాండ్ పెరగడం కూడా మరో కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణాల వల్ల రాగికి డిమాండ్ పెరిగిందని, దీని వల్ల ఏర్పడిన నిర్మాణాత్మక లోటు వల్ల ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. ఇక భౌగోళిక రాజకీయ అనిశ్చితి సరఫరా, డిమాండ్‌ను ప్రభావితం చేస్తుందని, ఈ అస్థిరత కాణంగా ధరలు రాబోయే రోజుల్లో హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

రాగి కొత్త వెండిగా మారుతుందా..?

రాగి ధరలు పెరగుతుండటంతో వీటిని వెండితో పోలుస్తున్నారు. కొత్త వెండిగా వీటిని పరిగణిస్తున్నారు. విలువైన లోహంగా వెండి ఉండగా.. అది పారిశ్రామిక వస్తువుగా విలువ పొందుతుంది. ఇక ఆర్థిక అనిశ్చితుల సమయంలో ఊహించని విధంగా డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం పరిస్థితుల్లో రాగిని కూడా అలాంటి లోహంగానే పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రాగికి వివిధ వస్తువుల తాయారీలో వాడుతుండటమే ధరలు పెరగడానికి కారణంగా తెలుస్తోంది. అలాగే బంగారం, వెండి ధరల పెరుగుదలతో రాగిలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో కాపర్ ధర రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎడిటర్ వాయిస్

## కమలానికి పవన్‌కి మధ్య అసలు ఏమి జరుగుతోంది?

బీజేపీ సిద్ధాంతాలను తమ బుర్రల నిండా నింపుకుని కాషాయానికి దశాబ్దాలుగా అంకితం అయిపోయిన వారి కంటే ఎక్కువగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీజేపీతో కలిసి ఉన్నారు. ఆ పార్టీ ఫిలాసఫీని సొంత పార్టీ కంటే ఎక్కువగా ఆయన ప్రచారం చేయడమూ అంతా చూశారు. ఇన్నాళ్ళ తన రాజకీయ ప్రస్థానంలో బీజేపీ నేతలు ఎపుడూ సనాతన ధర్మం గురించి ఎక్కువగా ప్రస్తావించిన సందర్భాలు లేవు, కానీ ఆ పనిని పవన్ కళ్యాణ్ చేస్తూ వస్తున్నారు. ఒక విధంగా మాస్ లోకి హిందూత్వ నినాదాన్ని ఆయన తెలుగు నాట ఎంతో కొంత బలంగా తీసుకెళ్ళగలిగారు. మోడీ అంటే పవన్ కి ఒక విధమైన ఆరాధన భావం ఉంది. అది ఆయన స్వయంగా ఎన్నో సార్లు చెప్పుకున్నారు కూడా. బీజేపీని టీడీపీని కలిపి ఏపీలో కూటమిని కట్టడంలో పవన్ పాత్ర చాలా ఎక్కువ అని అంతా ఒప్పుకుంటారు.

ఎందుకీ దూరం :

అలాంటి పవన్ తెలంగాణాలో బీజేపీకి దూరం పాటిస్తున్నారా అన్న చర్చ ఒక వైపు సాగుతోంది. ఎందుకంటే తెలంగాణాలో ఫిబ్రవరి నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేస్తామని మొదట ప్రకటించింది జనసేననే. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఈ మేరకు ప్రకటన కూడా చేశారు. తాము అడహాక్ కమిటీలను కూడా వేసుకుని ముందుకు సాగుతున్నామని కూడా చెప్పుకొచ్చారు. అంతే కాదు పవన్ కూడా సీరియస్ గానే లోకల్ బాడీ ఎన్నికలను తీసుకుంటున్నారని ఆయన జనంలోకి వచ్చి పర్యటనలు కూడా చేస్తారు అని అని తాళ్ళూరి రామ్ తాజాగా పేర్కొనడం జరిగింది. జనసేన ఈ విధంగా సోలోగా తెలంగాణాలో పోటీకి సిద్ధపడడం దానికి అనుగుణంగా కమిటీలని పార్టీ పరంగా ఏర్పాటు చేయడం అన్నది వేగంగా జరుగుతోంది. అలాగే స్థానిక ఎన్నికల కోసం భారీ రాజకీయ కార్యాచరణను సైతం సిద్ధం చేస్తున్నారు.

బీజేపీకి ఇబ్బందిగా : నిజానికి తెలంగాణాలో సొంతంగా తాము ఎదిగి అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోంది. బీఆర్ఎస్ పాలనను కాంగ్రెస్ ఏలుబడిని చూసిన ప్రజలు తమకు ఒక చాన్స్ ఇస్తారని ఆ పార్టీ ఆశలు పెట్టుకుంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని చూస్తున్న బీజేపీకి జనసేన నుంచి వచ్చిన ఈ తాజా ప్రకటన అయితే మింగుడుపడటం లేదని అంటున్నారు. జనసేన ఆల్ ఆఫ్ సడెన్ గా ఎందుకు తెలంగాణా నుంచి ఎన్నికల బరిలోకి దిగే ఆలోచన చేస్తోంది అన్నది అయితే బీజేపీ కీలక నేతలకు అసలు అర్ధం కావడం లేదని అంటున్నారు. ఆ పరిణామాల క్రమంలో కేంద్ర బీజేపీ పెద్దలు సైతం దీని మీద తెలంగాణా బీజేపీ నాయకత్వాని పూర్తి వివరాలను ఆరా తీస్తున్నారు అని అంటున్నారు.

ఒంటరిగానే అంటూ బీజేపీ : ఇక ఈ దశలో బీజేపీ తెలంగాణా శాఖ కూడా తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించడం విశేషం. ఆ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనతో పొత్తు ఉండదని ఆ అవసరం కూడా తమకు లేదని ఆయన తేల్చి చెప్పడం సరికొత్త రాజకీయ చర్చకు తావిస్తోంది. అయితే బీజేపీ చేసిన ఈ ప్రకటన మీద కూడా జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ రియాక్ట్ అయ్యారు. తెలంగాణా మీద పవన్ కి ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. అందుకే తెలంగాణాలో తొందరలో జరగబోయే మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

పొత్తులు లేనట్లేనా : అయితే జనసేన కూడా పోటీకి దిగితే అది ఏ పార్టీ విజయావకాశాలు దెబ్బ తీస్తుంది అన్న చర్చ కూడా ఉంది. ఓట్లు చీలిపోతే దాని వల్ల ఇబ్బంది విపక్షాలకు వస్తుంది. ఏపీలో బీజేపీ జనసేన పొత్తు కలిగి ఉన్నాయి. దాంతో తెలంగాణా బీజేపీ మీద ఆ ప్రభావం పడుతుందా అన్నది కూడా మరో చర్చగా ముందుకు వస్తోంది. ఈ నేపధ్యంలో జనసేన బీజేపీల మధ్య పొత్తులు కుదురుతాయా అన్నది కూడా చూడాల్సి ఉందని అంటున్నారు. బీజేపీ జాతీయ నాయకత్వంతో డైరెక్ట్ గా టచ్ లో జనసేన అధినేత ఉంటారు కాబట్టి అక్కడనే పొత్తుల మీద నిర్ణయం తీసుకుంటారా లేక ఎవరి మానాన వారు పోటీ చేస్తారా అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్


## హీరా గ్రూప్ కేసులో కీలక పరిణామం..

### నకిలీ కన్సల్టెంట్ అరెస్ట్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** అధిక రాబడుల ఆశచూపి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో వివిధ ప్రాంతాల్లో హీరా గ్రూప్ సంస్థ ప్రజల నుంచి పెద్ద ఎత్తున కోట్ల రూపాయలను సేకరించింది. ఆ సంస్థ ఎండీ నౌహీరా షేక్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ఇదే కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. నకిలీ కన్సల్టెంట్ కల్యాణ్ బెనర్జీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసింది. ప్రజల నుంచి రూ.5,978 కోట్లు పెట్టుబడులుగా వసూలు చేయడంలో బెనర్జీ కీలక పాత్ర పోషించినట్లు ఈడీ గుర్తించింది. ఇదే కేసులో ఈడీ అధికారులను బెదిరింపులు, ఒత్తిళ్లకు గురి చేసినట్లు నౌహీరాపై ఆరోపణలు వచ్చాయి. ఆమె ఫోన్లు, వాట్సప్ చాట్స్ సాక్ష్యాధారాలను ఈడీ అధికారులు సేకరించారు. నౌహీరా షేక్ ఆదేశాలతోనే ఇదంతా చేసినట్లు కల్యాణ్ బెనర్జీ తాజాగా అంగీకరించినట్లు ఈడీ పేర్కొంది. ఏడాదికి 36 శాతం కంటే ఎక్కువ లాభాలు ఇస్తామంటూ ప్రజలను హీరా గ్రూప్ మోసం చేసింది. ఈ అక్రమార్జనతో నౌహీరా షేక్ భారీగా స్థిరాస్తులు కొన్నట్లు ఈడీ గుర్తించింది. ఇదే కేసులో ఇప్పటి వరకు రూ. 428 కోట్ల ఆస్తులను జప్తు చేసింది. బాధితులకు డబ్బు తిరిగిచ్చేందుకు అటాచ్ చేసిన ఆస్తులను సుప్రీంకోర్టు అనుమతితో వేలం వేయాలని నిర్ణయించింది. అయితే, నౌహీరా షేక్ ఈ వేలాన్ని అడ్డుకొనేందుకు ప్రయత్నించినట్లు ఈడీ గుర్తించింది. ఇదే విషయాన్ని తెలంగాణ హైకోర్టుకు వివరించగా.. నౌహీరా షేక్‌కు రూ.5 కోట్ల జరిమానాను గత నెలలో ఉన్నత న్యాయస్థానం విధించింది. జరిమానా మొత్తాన్ని ప్రధాన మంత్రి సహాయ నిధికి జమ చేయాలని ఆదేశించింది.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**నంగునూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై వివేక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎల్లా రాజిరెడ్డి (50)కి రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. పంటల సాగుకు అందులో రెండు బోర్లు వేసినా పడలేదు. వ్యవసాయం లాభదాయకంగా లేదని పశువుల వ్యాపారం చేశారు. అందులోనూ నష్టాలు వచ్చి సుమారు రూ.5 లక్షల వరకు అప్పులయ్యాయి. వాటిని తీర్చే మార్గం కానరాకపోవడంతో శనివారం రాత్రి ఇంట్లో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గమనించిన కుటుంబసభ్యులు సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## తిరుమలలో గుర్తు తెలియని మహిళ మృతి



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రం సమీపమున 10-01-2026.తేదీ సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మహిళ వయసు సుమారు 25-30 సంవత్సరములు కలిగి ఉండి అనారోగ్యంతో బాధపడుతూ ఉండినట్లు, ఆమె యొక్క బాధను గుర్తించి అక్కడ ఉన్న గుర్తుతెలియని భక్తుల్లో ఎవరో 108 అంబులెన్స్ వారికి ఫోన్ ద్వారా సమాచారం తెలిపి నందున అంబులెన్స్ వారు వచ్చి ఆ మహిళను తీసుకొని తిరుమల అశ్విని ఆసుపత్రి నందు చేర్పించినట్లు, అక్కడ చికిత్స పొందుతూ అదే దినము రాత్రి చనిపోయినదిని అశ్విని ఆసుపత్రి డ్యూటీ డాక్టర్లు నిర్ధారించినారు. మృతి చెందిన మహిళ యొక్క అడ్రస్సు, గుర్తింపు ఆధారాలు ఏమి లేనందున మృతదేహమును అశ్విని ఆసుపత్రి మార్చురి నందు ఉంచడమైనది. పై ఫోటోలో కనిన మహిళను ఎవరైనా గుర్తించిన, ఆ మహిళ యొక్క సమాచారం తెలిసిన తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ వారికి సమాచారమును ఈ క్రింద ఫోన్ నెంబర్లకు తెలుపగలరు. సెల్ : 9440796769, 9440796771, 08772289027.

## కదులుతున్న కారులో యువతిపై గ్యాంగ్ రేప్

**జైపూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంటినుంచి కళాశాలకు వెళుతున్న యువతిని అడ్డగించి ఆమెపై గ్యాంగ్ రేప్‌నకు పాల్పడిన ఘటన రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 6న యువతి కళాశాలకు వెళ్తుండగా ఇద్దరు యువకులు అడ్డగించి ఆమెను బలవంతంగా కారులోకి ఎక్కించి నాపసర్ ప్రాంతంలో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. కొన్ని గంటలపాటు కదులుతున్న కారులో ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కారు ఓ గ్రామంలోకి ప్రవేశించడంతో స్థానికులు అనుమానం వచ్చి ఆపారు. దీంతో యువతిని కారులో నుంచి బయటకు తోసేసి అక్కడ్నుంచి నిందితులు పారిపోయారు. గ్రామస్థులు బాధిత యువతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జనవరి 11న భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### గొంతు నులిమి తల్లిని

## హతమార్చిన దత్తత కుమారుడు

**సుల్తానాబాద్ గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆస్తి కోసం పెంచి పోషించిన తల్లిని ఓ కుమారుడు హతమార్చిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. ఎస్సై చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్ మండలం కోమడ్లపల్లికి చెందిన ఐలవేని భాగ్యమ్మ(65), రాజయ్యకు సంతానం లేదు. దీంతో భాగ్యమ్మ తన మరిది నర్సయ్య కుమారుడు ఐలవేని సాయిని దత్తత తీసుకుని పెంచి పెద్ద చేసింది. అతడికి వివాహం అవగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతడి భార్య నిండు గర్భిణికాగా ప్రసవం కోసం పుట్టింటికి వెళ్లింది. 4 నెలల కిందట రాజయ్య మరణించగా అప్పటి నుంచి సాయి మద్యానికి బానిసయ్యాడు. భాగ్యమ్మ మందలించగా ఆమెను హతమార్చేందుకు నిర్ణయించుకున్నాడు. తద్వారా ఆస్తి కూడా దక్కుతుందని కుట్ర పన్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భాగ్యమ్మకు మద్యం తాగించి గొంతు నులిమి హత్య చేశాడు. అనుమానం వచ్చిన భాగ్యమ్మ బంధువులు సాయిని నిలదీయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. భాగ్యమ్మ సోదరుడు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా సీఐ సుబ్బారెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తుపాకీతో కాల్చేయత్నం కేసులో.. ముగ్గురి అరెస్టు



**కాశీబుగ్గ, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ రైల్వేకాలనీ బైకు పార్కింగ్ స్థలంలో తుపాకీతో బెదిరించి, దాడికి యత్నించిన కేసులో వైకాపా నాయకుడు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు మీసాల సురేష్‌బాబును పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ మేరకు డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ వివరాలు వెల్లడించారు. రైల్వేకాలనీలో పార్కింగ్ స్థలం కాంట్రాక్టును టెండర్ ద్వారా ఒడిశాలోని ఖుర్దాకు చెందిన కె.జగన్నాథరావు దక్కించుకున్నారు. ఈ నెల 10 నుంచి ఆయన పార్కింగ్‌ను నిర్వహించాల్సి ఉంది. 9న రాత్రి 12 గంటల తర్వాత జగన్నాథరావు తన వారితో కలిసి స్థలం వద్దకు వెళ్లారు. టెండర్ తమకు వచ్చిందని స్థలం అప్పగించాలని కోరారు. అప్పటి వరకు పార్కింగ్‌ను నిర్వహిస్తున్న మీసాల సురేష్‌బాబుతోపాటు చిన్నారావు, మోహనరావు, మున్నా ఎలియాస్ సందీప్‌లు సబ్ కాంట్రాక్టు పొందాలనే ఉద్దేశంతో జగన్నాథరావును తుపాకీ, మారణాయుధాలతో బెదిరించారు. దాడి చేయబోయారు. తుపాకీతో కాల్చేందుకు చిన్నారావు ప్రయత్నించాడు. ఈ మేరకు జగన్నాథరావు ఫిర్యాదు ఇవ్వడంతో సురేష్‌బాబుతోపాటు చిన్నారావు, మోహనరావులను ఆదివారం కోసంగిపురం కూడలి వద్ద పోలీసులు అరెస్టుచేశారు. తపంచా(తుపాకీ), 4 రౌండ్ల బులెట్లు, మారణాయుధాలు, ద్విచక్ర వాహనం, మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మున్నాను అరెస్టు చేయాల్సి ఉందని, గతంలో సురేష్‌బాబుపై 4 కేసులు, చిన్నారావు, మోహనరావులపై 8 చొప్పున కేసులు ఉన్నాయని డీఎస్పీ పేర్కొన్నారు. చిన్నారావు, మోహనరావులు సురేష్‌బాబుకు చిన్నాన్నలు.

### హార్సిలి హిల్స్‌లో సెల్ఫీ తీసుకుంటూ

## లోయలో పడ్డ యువకుడు



**బి.కొత్తకోట, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో సోమవారం ఉదయం సెల్ఫీ తీసుకుంటూ తిరుపతికి చెందిన పురుషోత్తం అనే యువకుడు లోయలోపడ్డ సంఘటన కలకలం రేపింది. అందిన సమాచారం మేరకు.. తిరుపతికి చెందిన పురుషోత్తం బికొత్తకోట మండలంలోని, హార్సిలిహిల్స్‌కు వచ్చాడు. పర్యాటక అందాలనుతిలకిస్తూ, నిలబడి సెల్ఫీ తీసుకుంటుండగా ప్రమాద వశాత్తు కాలు జారి లోయలోపడ్డాడు. బాధితున్ని అక్కడ ఉన్న పోలీసులు వెంటనే బయటికి తీశారు. తీవ్ర గాయాలతో బయడ్డాడు.

## తెనాలిలో బ్యాంకుపై చోరీ యత్నం

**విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రతపై తీవ్ర ప్రశ్నలు తెనాలి పట్టణంలోని మారీసుపేటలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్లో సోమవారం తెల్లవారుజామున చోరీ యత్నం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంక్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే బ్యాంక్‌లో నగదు లేదా విలువైన వస్తువులు లభించకపోవడంతో దొంగలు ఖాళీ చేతులతోనే పరారయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు అనుమానితుల కదలికలు సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా నమోదయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బ్యాంక్ వంటి కీలక ఆర్థిక సంస్థల్లో భద్రతా ఏర్పాట్లు ఎంత మేరకు సమర్థంగా ఉన్నాయి అన్న అంశంపై ఈ ఘటన మరోసారి సందేహాలు కలిగిస్తోంది.

# కిసాన్ వాయిస్

## ఫ్యూచర్ సిటీలోని ఆ భూములు రైతులకే..




తెలంగాణలో గత ప్రభుత్వం సేకరించిన ఫార్మా సిటీ భూములను ప్రస్తుత ప్రభుత్వం ఫ్యూచర్ సిటీగా మార్చడంపై వివాదం మొదలైంది. రంగారెడ్డి జిల్లాలో సుమారు 19,333 ఎకరాలను ఒక నిర్దిష్ట 'ప్రజా ప్రయోజనం' (ఔషధ రంగం) కోసం సేకరించారు. అయితే ప్రాజెక్టు మార్పుతో.. 2013 భూసేకరణ చట్టం సెక్షన్ 101 ప్రకారం ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలనే డిమాండ్ పెరుగుతోంది. ఉద్దేశించిన ప్రాజెక్టును రద్దు చేసి, భూమిని ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టవిరుద్ధమని రైతులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. పారిశ్రామిక హబ్ నుండి రియల్ ఎస్టేట్ తరహా ప్రాజెక్టుగా మార్చడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టు చుట్టూ ఇప్పుడు కొత్త వివాదం మొదలైంది. ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం సేకరించిన భూములను ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లిస్తుండటంతో.. ఆ భూములను తిరిగి తమకే ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది.

ఫార్మా సిటీ నుండి ఫ్యూచర్ సిటీ వరకు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని రంగారెడ్డి జిల్లా పరిధిలో దాదాపు 19,333 ఎకరాల భూమిని ఫార్మా సిటీ ఏర్పాటు కోసం సేకరించింది. ఔషధ రంగంలో ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు స్థానంలో 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మించాలని నిర్ణయించింది. ఫార్మా రంగం కోసం ఇచ్చిన భూములను రియల్ ఎస్టేట్ లేదా ఇతర వాణిజ్య అవసరాలకు వాడటంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్దేశించిన ప్రాజెక్టును రద్దు చేసినందున.. భూమిని తిరిగి తమకే అప్పగించాలని వారు కోరుతున్నారు.

## మీ పెరట్లోనే కాస్తీ అవకాడో..

### రూ.10లు ఉంటే చాలు ఈజీగా పెంచవచ్చు.. కాయలే కాయలు..

సతీష్ దూబే సూచనలతో ఇంట్లోనే అవకాడో మొక్కను సులభంగా పెంచి, రసాయనాలు లేని పండ్లు పొందవచ్చు. దీని వల్ల ఆరోగ్యం, డబ్బు ఆదా రెండూ సాధ్యమవుతాయి.

ప్రస్తుత కాలంలో ప్రజలు ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో 'సూపర్ ఫుడ్ల అని పిలువబడే అవకాడో ఫలానికి మార్కెట్‌లో భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే, ఇవి కేవలం విదేశాల్లోనో లేదా పెద్ద పెద్ద తోటల్లోనో మాత్రమే పండుతాయని చాలామంది భావిస్తారు. కానీ, మన ఇంటి బాల్కనీలో లేదా మిద్దె తోటలో అవకాడో మొక్కను సులభంగా పెంచుకోవచ్చని వ్యవసాయ నిపుణుడు సతీష్ దూబే వివరిస్తున్నారు. ఇంటి వద్దే అవకాడో మొక్కను పెంచే విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ సమగ్ర కథనంలో తెలుసుకుందాం.



అవకాడోను విత్తనం ద్వారా పెంచడం ఒక ఆసక్తికరమైన ప్రక్రియ. దీనికోసం మీరు మార్కెట్ నుంచి తెచ్చిన ఎవోకాడో ఫలంలోని విత్తనాన్ని సేకరించాలి. ముందుగా విత్తనాన్ని ఎటువంటి గుజ్జు లేకుండా శుభ్రంగా కడగాలి. ఈ విత్తనాన్ని నేరుగా మట్టిలో నాటకుండా, 4 నుంచి 6 వారాల పాటు నీటిలో ఉంచాలి. విత్తనం సగం నీటిలో మునిగేలా అమర్చాలి. కొన్ని రోజుల తర్వాత విత్తనం నుండి వేర్లు చిన్న మొలక రావడం గమనించవచ్చు. ఇదే మొక్క ఎదుగుదలకు మొదటి సంకేతం.

కుండీలో నాటే విధానం: విత్తనం నుంచి మొలక వచ్చిన తర్వాత, దానిని మట్టిలో నాటాలి. అవకాడో మొక్కకు నీరు నిల్వ ఉండని తేలికపాటి మట్టి ఉండాలి. పోషకాలు సమృద్ధిగా ఉండే ఎరువులను మట్టిలో కలపాలి. కుండీకి అడుగున రంధ్రాలు ఉండటం చాలా ముఖ్యం. దీనివల్ల అదనపు నీరు బయటకు వెళ్లిపోయి, వేర్లు కుళ్ళిపోకుండా రక్షణ లభిస్తుంది.

అవకాడో మొక్క ఆరోగ్యంగా పెరగాలంటే సరైన వాతావరణం అవసరం. ఈ మొక్కకు రోజుకు కనీసం 6 గంటల సహజమైన సూర్యరశ్మి అవసరం. దీనిని ఎండ తగిలే వెచ్చని ప్రదేశంలో ఉంచాలి. గాలిలో తేమ శాతం తగినంతగా ఉంటే మొక్క ఎదుగుదల వేగంగా ఉంటుంది. మట్టి ఎప్పుడూ స్వల్ప తేమతో ఉండాలి, కానీ నీరు ఎక్కువై బురదగా మారకూడదు. మట్టి పైపొర 1 నుంచి 2 అంగుళాల వరకు ఎండిపోయినట్లు అనిపిస్తేనే తిరిగి నీరు పోయాలి. అతిగా నీరు పోయడం వల్ల మొక్క చనిపోయే ప్రమాదం ఉంది.

ఇంట్లో పెంచే అవకాడో మొక్కలు వాణిజ్య తోటల వలె త్వరగా ఫలాలను ఇవ్వవు. కొన్ని హైబ్రిడ్ రకాలు 2 నుండి 3 ఏళ్లలోనే కాపుకు వస్తాయి. సాధారణ విత్తన రకాలు ఫలాలను ఇవ్వడానికి 8 నుంచి 10 ఏళ్ల సమయం తీసుకోవచ్చు. అందుకే అవకాడో సాగులో ఓర్పు చాలా ముఖ్యం. ఒకవేళ పండ్లు రాకపోయినా, ఈ మొక్క తన అందమైన ఆకులతో మీ ఇంటికి అలంకార ప్రాయంగా మారుతుంది.

సతీష్ దూబే గారి అభిప్రాయం ప్రకారం, ఇంట్లో అవకాడో పెంచడం వల్ల మనకు స్వచ్ఛమైన, రసాయనాలు లేని పండ్లు లభిస్తాయి. మార్కెట్‌లో ఒక్కో అవకాడో ధర రూ.100 నుంచి రూ.300 వరకు ఉంటుంది. మనమే పండించుకోవడం వల్ల దీర్ఘకాలంలో భారీగా డబ్బు ఆదా అవుతుంది. కొద్దిపాటి శ్రద్ధ, సరైన అవగాహన ఉంటే మీరు మీ ఇంటినే ఒక చిన్న అవకాడో తోటగా మార్చుకోవచ్చు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 13 జనవరి 2026






www.viswamvoice.com



## సంక్రాంతి బరిలో గెలుపు

# కోడిదా..? కోర్టుదా..?

○ జంతు సంరక్షణ చట్టంతో కఠిన నిబంధనలు, కీలక తీర్పు
○ జూద క్రీడలను ప్రోత్సహించొద్దని హితవు, హెచ్చరికలు ○ సంస్కృతిలో భాగమని తగ్గేదెలే అంటున్న బరుల నిర్వాహకులు
○ పందాల నిర్వహణకు ప్రజా ప్రతినిధుల అండ దండలతో నిర్వాహకులు, ఆంక్షలతో అధికారులు.. గెలుపెవరిది.?

ప్రత్యేక కథనం "రిపోర్టర్ చందు" రాయవరం :

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఏటా వచ్చే సంక్రాంతి పండుగ కోసం ఆసక్తిగా ఏడాదంతా ఎదురు చూస్తారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ కోసం పట్టణ ప్రాంతాల్లో జీవిస్తున్నవారు తమ సొంత గ్రామాలకు వెళ్లడానికి ముందు నుండే ఏర్పాట్లు చేసుకుంటారు. ఏటా వచ్చే సంక్రాంతి పండుగ అంటే వెంటనే గుర్తుకు వచ్చేవి పిండివంటలు, రంగవళ్లులు, గంగిరెద్దుల సందడి, సంబరాలతో పాటు కోడిపందేల కోలాహలాలే గుర్తుకు వస్తాయి. ప్రతీ ఏటా కోడి పందేలు నిర్వహణ కుదరదని చెబుతూనే, ప్రభుత్వాలు పరోక్షంగా ప్రజా ప్రతినిధుల మాట మేరకు చూచి చూడనట్లు వ్యవహరించడం పరిపాటి.

### జంతు హింస ప్రోత్సహించొద్దు.. హైకోర్టు

కాగా ఈ ఏడాది కోడి పందేల విషయంలో రాష్ట్ర హైకోర్టు కఠిన ఆదేశాలను జారీ చేయడంతో పరిస్థితులు కాస్త భిన్నంగా కనిపిస్తున్నాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప జంతు హింస పై తీర్పునిస్తూ సంప్రదాయం పేరుతో మూగజీవాల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని, ముఖ్యంగా సంక్రాంతి పండగకు కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఎ.పి జూద నిరోధక చట్టం-1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎ.సి.పి లను ఆదేశించారు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కోడి పందేలు నిర్వహించే సంప్రదాయ నేపథ్యంలో ఆ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. చట్టాల ఉల్లంఘనలు జరిగితే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులను కోర్టు ద్వారా హెచ్చరించారు. కింది స్థాయి అధికారులు చట్టాలను అమలు చేయకపోతే వారిపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని. తనిఖీలకు ఎస్సై స్థాయికి తగ్గని పోలీసు అధికారి, తహశీల్దార్, భారత జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి లేదా జంతు సంరక్షణ కోసం పనిచేసే ఎన్జీఓ ప్రతినిధులకు కమిటీలో చోటు కల్పించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకూడదని న్యాయస్థానం ద్వారా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పండుగ పూట బరిలోకి దిగే పందెం కోళ్ల విన్యాసాలు చూద్దామనే ఆశ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

### సంస్కృతిలో భాగమా.! చట్ట వ్యతిరేకమా.?

ఏది ఏమైనప్పటికీ సంక్రాంతి పండుగ లో కోడిపందేలు కూడా మన సంస్కృతిలో భాగమేనని కొందరు గట్టిగానే వాదిస్తున్నారు. అందుకే ప్రతి ఏటా పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటిని అడ్డుకోవడం యంత్రాంగానికి పెను సవాలుగా మారుతోంది. కోట్లాది రూపాయల చేతులు మారే ఈ జూద క్రీడను నియంత్రించడం అంత సులభం కాదని గత అనుభవాలు చెప్పకనే చెబుతున్నాయి.

### నేతల మాటలతో ఆందోళనలో జూద క్రీడాకారులు

ఈసారి ప్రభుత్వం పోలీసులు ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, గతంలో కోడిపందాల బరుల నిర్వహణకు స్థలాలు కేటాయించిన యజమానులకు నోటీసులు జారీ చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు, జూద క్రీడలకు సహకరించినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోడిపందాలు నిర్వహించుకోమని జూదం జోలికి పోవద్దని చెప్పడం ఒక వంతు అయితే, పిఠాపురం సభలో ఈ ఏడాది కోడిపందేల అంశంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా, సామాజికంగా పెద్ద చర్చకు దారితీశాయి. సంక్రాంతి పండుగ అంటే కేవలం జూద క్రీడలు, పందేలు మాత్రమే అనే భావన సమాజంలో మారాలని ఆయన పిలుపునిస్తూ, పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, హింసకు తావు ఇచ్చే పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన సూచించడం చర్చనీయాంశమైంది. స్వయంగా ప్రభుత్వ పెద్దలే ఈ విధంగా స్పందించడంతో, పందేల రాయుళ్లలో ఈసారి కొంత ఆందోళనతో కూడిన గుబులు మొదలైంది.

### తగ్గేదెలే అన్నట్లు బరులు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

చట్టాల ద్వారా ఎన్ని ఆదేశాలు ప్రభుత్వాల నుండి వెలువడినప్పటికీ కోడిపందాల బరులు నిర్వహించడంలో నిర్వాహకులు తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. రహదారులను ఆనుకునే బరులను యథేచ్ఛగా తయారుచేసి. పోలీసులకు ప్రభుత్వాలకు సవాలు విసురుతున్నారు. న్యాయస్థానం ఆదేశాలు ఒకవైపు, ప్రభుత్వ పెద్దల సూచనలు మరోవైపు ఉన్నప్పటికీ ఈ సంక్రాంతికి కోడిపందేలను పూర్తిగా అడ్డుకోవడం సాధ్యమేనా అన్న అంశం ఆసక్తికరంగా మారింది. పల్లెల్లో వేళ్లూనుకుపోయిన ఈ ఆచారాన్ని కేవలం చట్టాలతో కట్టడి చేయడం కష్టమని, ప్రజల్లోనే మార్పు రావాలని విశ్లేషకులు, జంతు ప్రేమికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నప్పటికీ భావిస్తున్నప్పటికీ, కోడిపందాల నిర్వహణ చూడడానికే దేశ,విదేశాల నుండి ప్రజలు గ్రామాలకు తరలి వస్తున్నారని మరికొంతమంది వాదించడం చర్చనీయాంసంగా మారింది . ఏది ఏమైనప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో బరులను నిర్వహించడంలో వెనకడుగు వేయకుండా ఏర్పాట్లు చేస్తున్న కోడిపందాల నిర్వాహకులకు, ప్రభుత్వ ఆదేశాలతో వారిని అడ్డుకోవడానికి కసరత్తు చేస్తున్న పోలీసులు, అధికార యంత్రాంగం మధ్య ఈ సంక్రాంతికి గట్టి పోటీ ఉంటుందనే చెప్పుకోవాలి. ప్రభుత్వాలు ఆఖరి వరకు గట్టిగా బిగించి, ఆఖరున చేతులెత్తేస్తారనేది సైతం పలువురి వాదన.. ఇన్ని వాదనల మధ్య కోర్టు తీర్పు నిర్వహణలో పోలీసులు, అధికారులు ఏ మేరకు విజయం సాధిస్తారో, పందెం కోళ్లు ఎంతవరకు సురక్షితంగా ఉంటాయో వేచి చూడాలి మరి...

## వైసిపిని వీడి టీడీపీలో చేరిన 15వ వార్డు కార్యకర్తలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం 15వ వార్డుకి చెందిన పలువురు టీడీపీ నాయకులు గున్నా శ్రీను, వంక వరశేఖర ప్రసాద్, వల్లూరి సత్యనారాయణ (చిట్టీల రాజు) ఆధ్వర్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసీపీ ని వీడి తెలుగుదేశంపార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎన్.చిన్న, జి.కొండ, ఎ.నారాయణబాబు, ఆర్.అప్పారావు, కె.నారాయణరావు, వై.మంగరాజు, ఆర్.శ్యామ్, ఎస్.ప్రసాద్, ఎం.గణేష్, జి.చిన్ని, జి.దుర్గారావు, ఓం సురేష్, వి.సతీష్, జి.గణపతి, పి.గోవింద్, కె.సాయి, ఎం.చిన్న, వై.శ్రీను, ఎం.కృష్ణ, ఎం.వెంకన్న, వి.దుర్గాప్రసాద్, ఇ.చిన్న, బి.దుర్గ ప్రసాద్, కె.మోషె, కె.భగవాన్, వై.అప్పారావు, బి.శేఖర్ లు ఉన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసినందుకు ఆనందంతో టీడీపీ లో చేరినట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరిలో కలపటం ఆనందంగా ఉందన్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్, పాలచర్ల వెంకన్నబాబు, వాదా ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద

## 164వ జయంతి

నివాళులర్పించిన వివేకానంద మెమోరియల్, స్పోర్ట్స్ క్లబ్,రీడింగ్ రూం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశపు గొప్ప ఆధ్యాత్మిక సామాజిక నాయకులలో ఒకరైన స్వామి వివేకానంద 164వ జయంతి, జాతీయ యువజన దినోత్సవ వేడుకలను సోమవారం అన్నపూర్ణమ్మ పేటలోని స్వామి వివేకానంద మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ రీడింగ్ క్లబ్బు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.క్లబ్ సభ్యులందరూ హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోమండల సూర్యనారాయణ, జాంశెట్టి గాంధీప్రసాదుల హరినాథ్, ఆవాల దుర్గాప్రసాద్, ఎం.చంద్రశేఖర్, ఏ మల్లికార్జునరావు, బురిడి త్రిమూర్తులు, వి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

చొప్పెల్ల గ్రామంలో

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం పరిధిలో చొప్పెల్ల గ్రామంలో సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలు ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య ఆలమూరు మండల జనసేన అధ్యక్షుడు సూరపరెడ్డి సత్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంక్రాంతి వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతను చాటిచెప్పాయి. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంస్కృతిక సాంప్రదాయాలకు అద్దం పట్టిన ముగ్గులు,రంగురంగుల ముగ్గులు, సంప్రదాయ డిజైన్లు ప్రదర్శిస్తూ సంక్రాంతి సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి చాటారు. ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేయగా, కార్యక్రమం అంతటా ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సూరపరెడ్డి సత్య మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు గ్రామాల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయి. మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటి ప్రాముఖ్యతను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు.

బూరుగుపూడిలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి

## శంకుస్థాపన చేసిన బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ" (2.0) కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రజలందరికీ సురక్షిత త్రాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ఓ హెచ్ ఆర్ ట్యాంకులు, వాటర్ ప్లాంట్ లు పెద్ద ఎత్తున చేస్తున్నామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం బూరుగుపూడి గ్రామంలో గ్రామస్తులకు సురక్షిత తాగునీరు అందించడానికి సుమారు 56 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓ హెచ్ ఆర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నరసాపురం,శ్రీరంగపట్నం, బుచ్చింపేట తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. శ్రీరంగపట్నం గ్రామంలో 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. నరసాపురం గ్రామంలో 65.50 లక్షల రూపాయలతో నిర్మించిన ఓ హెచ్ ఆర్ ట్యాంకు ప్రారంభించి, గ్రామస్తుల బత్తుల చేతుల మీదుగా మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రతాప్, పంచాయతీరాజ్ సిబ్బంది దుర్గాప్రసాద్, మోహన్ సాయి, ఎన్డీఏ నాయకులు కంటే నాగ కేశవరావు, అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీను, యర్రంశెట్టి పోలారావు, ముక్క రాంబాబు, తన్నీరు తాతాజీ, ఎంపీటీసీ పీతా శ్రీనుబాబు, ప్రగడ జోగారావు, మట్టా నాగేశ్వరరావు, చదువు శ్రీను, ప్రగడ దేవి,కట్టా సత్తిబాబు, సెక్రెటరీ జాకబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులు ప్రారంభించిన బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో బొబ్బిలిలంక గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.37.80లతో, రాపాక గ్రామంలో రూ.39.60 లక్షలతో నిర్మించిన ఓహెచ్ ఎస్ఆర్ వాటర్ ట్యాంకులను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా పందాలకు భారీ బరులు ఏర్పాటు

- అనుమతులు తప్పక వస్తాయని నిర్వాహకుల ధీమా? - షిఫ్ట్ కార్లు, భారీ బైకులతో హోరెత్తిస్తున్న ప్రచారం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం వర్గంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా కోడిపందాల సంప్రదాయం పేరుతో పెద్ద ఎత్తున క్యాసినో, గుండాట, జూదం, విచ్చలవిడిగా మద్యం విక్రయాలకు అడ్డగా భారీ బరులు జోరుగా ఏర్పాటు చేస్తున్నారు. సీతానగరం మండలంలో క్యాసినో నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు పలువురు వాపోతున్నారు. కోరుకొండ మండలంలో మధురపూడి, కోటి, రాజవరం గ్రామాల్లో భీమవరానికి దీటుగా ఏడాది పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించాలన్న ఉద్దేశంతో భారీ బరుల నిర్మాణానికి రాత్రింబవళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రజాప్రతినిధుల అండతో మూడు రోజులపాటు ప్రభుత్వం తప్పక అనుమతులు వస్తాయని, ఈ విషయంలో ఎటువంటి డోకా లేదన్న ఉద్దేశంతో నిర్వాహకులు వేలాది రూపాయలు ఖర్చు చేసి, అన్ని వసతులతో సర్వాంగ సుందరంగా బరులను తయారు చేస్తున్నారు. గత వారం రోజుల నుండి వాట్సాప్ లో ద్వారా కోడిపందాల నిర్వహణ, భారీ బహుమతుల ప్రచారం జోరుగా సాగుతుంది. కోర్టు ఆదేశాలను సైతం తుంగలోకి తొక్కే పరిస్థితులు కానవస్తున్నాయి. అయితే నిర్వాహకులు చెప్తున్న మాటలకు, అక్కడ జరుగుతున్న పనులకు పొంతన కుదరడం లేదు. కోడిపందాల నిర్వాహకుల పాలిట చట్టం తన పని తాను చేసుకోపోతుందా? చుట్టంగా మారుతుందా? అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కోడిపందాలు, బరుల ఏర్పాటు నిషేధం

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, జూదాలను నిషేధించడంతో మండపేట తహసిల్దార్ కార్యాలయం నందు పలు శాఖల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పశుసంవర్ధ శాఖ అధికారులతో సమన్వయంగా పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మారేడుబాకా గ్రామంలో బరులను, మండపేట టౌన్ పరిధిలో గొల్లపుంత కాలనీ రోడ్లో ఏర్పాటుచేసిన పలు బరులను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మండపేట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహశీల్దార్ తేజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా కోడిపందేల ఏర్పాటు చేయుట వీక్షించుట చట్టరీత్యా నేరమని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉందని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలు ఎవరైనా ఏర్పాటు చేస్తే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. పర్యవేక్షణ నిమిత్తం మండల స్థాయి మరియు గ్రామ స్థాయి టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు.



### ఆత్రేయపురంలో కోలాహలంగా

# డ్రాగన్ పడవల పోటీలు ప్రారంభం

## పడవల పోటీలతో కోనసీమ వైభవం విశ్వవ్యాప్తం - ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

## నేడు సెమీ ఫైనల్స్, ఫైనల్స్‌తో సంక్రాంతి ఉత్సవం ముగింపు

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో జరుగుతున్న సంక్రాంతి ఉత్సవంలో భాగంగా రెండో రోజు సోమవారం జాతీయ స్థాయి డ్రాగన్ పడవల పోటీలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ తో కలిసి జెండా ఊపి ఈ పోటీలను ప్రారంభించారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తదితర ప్రముఖులు పోటీలను తిలకించేందుకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాల నుంచి 22 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. సోమవారం పలు రౌండ్లలో పోటీలు నిర్వహించారు. ఉచ్చిలి నుంచి తాడిపూడి వంతెన వరకు 1000మీటర్ల దూరం సాగిన ఈ పడవల పోటీల్లో టైం ఆధారంగా విజేతలను నిర్ణయించారు. ఈ పోటీలకు వీక్షకుల నుంచి



అనూహ్యస్పందన లభించింది. ఈ పోటీల్లో మొత్తం 22 జట్లు పోటీ పడగా 6 జట్లు సెమీఫైనల్స్ కు ఎంపికయ్యాయి. ఎంపికైన జట్లను ఎమ్మెల్యే అభినందించారు. కేరళ (అలెప్పీ), బండారు, కోనసీమ, పల్నాడు -1, కర్నూలు, ఎర్ర కాలువ జట్లు మంగళవారం సెమీఫైనల్స్‌లో పోటీపడనున్నాయి. చివరి రోజు మంగళవారం సెమీ ఫైనల్స్, ఫైనల్స్ పోటీలు జరుగుతాయి. అలాగే గోదావరి తీరంలో సంక్రాంతి సాంప్రదాయ గాలి పటాల పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ కేరళలో సాంప్రదాయకంగా జరిగే పడవలపోటీలు మన కోనసీమలో సైతం నిర్వహించుకోవడం ద్వారా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,కేరళ, మహారాష్ట్రలకు చెందిన జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయన్నారు. భవిష్యత్తులో కేరళ తరహాలో ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్లను అనపర్తి టీడీపీ పరిశీలకుడు ఆకుల రామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుందన్నారు.ముగ్గుల పోటీలు మహిళల ఆదరణ పొందాయన్నారు. ఆత్రేయపురం ఉత్సవం ముగిసిన తరువాత సైతం లొల్ల లాకుల వద్ద పర్యాటకులు తరలివచ్చేలా, కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. లొల్ల లాకుల వద్ద శాశ్వతంగా టూరిజం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వైభవం టెంపుల్ టూరిజానికి దోహదపడుతుందని, లొల్ల, ఆత్రేయపురం పరిసర ప్రాంతాలను ఎకో టూరిజంలో అభివృద్ధి చేసుకుని ఈ ప్రాంతం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు) ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి బాలాజీ,తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సంక్రాంతి సంబరాలు కమిటీ చైర్మన్, ఆత్రేయపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణం రాజు (తాడిపూడి బాబు) వెత్స అనిల్ కుమార్, ముళ్ళపూడి భాస్కర రావు,పి.ఎస్. రాజు, పాలూరి సత్యానందం, తహశీల్దార్ రాపాక దుర్గా రామచంద్ర మూర్తి, ఎంపిడిఓ వెంకట్రామన్ ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### కొత్తపేట ప్రబలతీర్థం కుల మతాలకు అతీతంగా

# అందరూ కలిసి ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు కొత్తపేట సబ్ డివిజన్ డీఎస్పీ ఆధ్వర్యంలో కొత్తపేట ప్రభల తీర్థం సంబంధించి కమిటీ పెద్దలు మరియు కొత్తపేట మండలంలో అన్ని క్యాస్ట్‌లకు సంబంధించిన పెద్దలు మరియు ఫ్లెక్సీ షాపు యజమానులతో కొత్తపేట మండల ఆఫీస్ నందు పీస్ కమిటీ మీటింగ్ పెట్టడం జరిగినది. దీనికి సంబంధించి కొత్తపేట ప్రబలతీర్థం కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ప్రశాంతంగ పండుగ జరుపుకోవాలని సూచించారు మరియు సినిమా హీరోలు ఫ్లెక్స్ లు ప్రభలపై పెట్టడం గాని ఫ్లెక్స్ లు ఊరేగించడం గాని మరియు మద్యం మత్తులో ఉన్న వారితో బాణాసంచా కాల్చడం గాని చేయవద్దని సూచించడం జరిగినది. అదేవిధంగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పలుచోట్ల పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. ఫ్లెక్సీ షాపు యజమానులకు ప్రజలను రెచ్చగొట్టే ఫ్లెక్సీలు ప్రింట్ చేయవద్దని సూచించడం జరిగినది. ముఖ్యంగా డిఎస్పీ మన ఆనందం వేరే వాళ్లకు విషాదకరంగా మారకుండా ఉండేలాగా అందరూ మంచి వాతావరణం లో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ మీటింగ్ నందు కొత్తపేట డిఎస్పీ కొత్తపేట ఎస్సై,కొత్తపేట ఫైర్ ఎస్.ఐ కొత్తపేట ఎమ్మార్వో మరియు సిబ్బంది అందరూ హాజరైనారని కొత్తపేట ఎస్సై తెలియజేశారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

## రాజ్ కుమార్ వడయార్, పాలూరి సత్యానందం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** 1863వ సంవత్సరం-జనవరి నెల - 12వ తేదీన జన్మించి వివేకానందునిగా మారిన నరేంద్రనాథ్ దత్తా జన్మదినాన్నే మన సువిశాల భారతం జాతీయ యువజన దినోత్సవం గా వివేకానంద యూత్ అధ్యక్షులు పాలూరి జయ ప్రకాష్ నారాయణ (జేపీ) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శిల్పి రాజ్ కుమార్ వడయార్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం పాల్గొని పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆర్ యస్ యస్ ఖండ ప్రముఖ్ తోగరు ఆంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత విశేషాలు వివరించారు. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది కాబట్టి నీవు నిరంతరం బలవంతుడిగా మారడానికి ప్రయత్నిస్తూనే ఉండు. కానీ, శారీరక బలం కంటే - ఆర్థిక బలం గొప్పది,ఆర్థిక బలం కంటే - సామాజిక బలం గొప్పది,సామాజిక బలం కంటే - మానసిక బలం గొప్పది - మానసిక బలం కంటే - జ్ఞాన బలం గొప్పది అని మాత్రం మర్చిపోకు. అన్నారు ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు మద్దం శెట్టి శ్రీనివాసరావు, పాలాటి మాధవ స్వామి, కముజు శివ, కోటిపల్లి దామోదర్, అన్యం సత్యనారాయణ,ఉద్దరాజు ప్రసాద్ రాజు,బొర్రా ఆంజనేయులు, సిద్దంశెట్టి గంగారావు సిద్దంశెట్టి శంకర్ సింగిరెడ్డి వీరన్న రేలంగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంకు సంక్రాంతి శోభ

## కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ సంబరాలకు సర్వం సిద్ధం

## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి ఎస్ ఎమ్ కళాశాల వేదికగా మూడు రోజులపాటు సందడే సందడి

## నేడు సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించనున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని వి ఎస్ ఎమ్ కళాశాల వేదికగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026 మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో అత్యంత వైభవంగా జరగనున్నాయి.

**సుభాష్ నగర్‌లో సందడే సందడి**

**ఆసక్తికర పోటీలు.. అద్భుతమైన బహుమతులు**

వివిఎస్ఎమ్ కళాశాల ప్రాంగణాన్ని మన సుభాష్-మన రామచంద్రపురంగా ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు ప్రత్యేకంగా వీనుల విందు చేయనున్నాయి. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అక్కడ నిర్మించిన తాత్కాలిక కట్టడాలు రామచంద్రపురం రాజు గారి కోట, వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, పూరి గుడిసెలు, మండువా లోగిలి, వరిచేలు, కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ నమూనా, కోటిపల్లి- ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి నమూనా తదితర సెట్టింగ్లు ఔరా అనిపిస్తున్నాయి. నేటి తరానికి



మన సంప్రదాయాలు కళ్లకు కట్టేలా ప్రతిబింబిస్తున్నాయి. మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు అలరించనున్నాయని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం సోమవారం మీడియా ప్రతినిధులకు తెలిపారు.

**ఇవే సాంస్కృతిక కార్యక్రమాలు**

మూడు రోజుల కోనసీమ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు జనవరి 13న సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు, నృత్యాలు, తప్పెట గుళ్ళు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 14 న నృత్య పోటీలు, కల్చరల్ డాన్స్ లు, స్కిట్స్, మ్యాజిక్ షో లు ఏర్పాటు చేశారు. అదేరోజు సాయంత్రం జీ తెలుగు సరిగమప విజేత యశస్వి కొండేపూడి లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్ ఏర్పాటు చేశారు. అలాగే చివరి రోజు జనవరి 15 న ఉదయం వంట పోటీలు, మెగా హౌసి ఏర్పాటు చేశారు. సాయంత్రం జబర్దస్త్ - హైపర్ ఆది టీం ప్రేక్షకులను అలరించనున్నారు. అలాగే "ఢీ " అభి మాస్టర్ & భూమికలు తమ నృత్య ప్రదర్శనలతో అలరిస్తారు. అనంతరం మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ల సందేశం అనంతరం పలు పోటీల్లో విజేతలైన వారికి బహుమతుల ప్రధానం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ చేతుల మీదుగా జరుగుతుంది. ఈ సంక్రాంతి సంబరాలల్లో ప్రజలందరూ పాల్గొని ఆనందించాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీ హరీష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, శాసనసభ్యులు, ఆర్డిఓ అఖిల, డీఎస్పీ రఘువీర్ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.

### బాడీ బిల్డింగ్ పోటీలను ప్రారంభించిన

# ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం దుడ్డివారి అగ్రహారం ఆఫీసర్స్ రిక్రియేషన్స్ క్లబ్ లో యువజన దినోత్సవం సందర్భంగా కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్, హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నిర్వహించిన రంకిరెడ్డి కాశీ విశ్వనాథం బాడీ బిల్డింగ్, ఫిజిక్ స్పోర్ట్స్ చాంపియన్ పోటీలను ఎంపీ గంటి హరీష్ బాలయోగి ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొనడానికి విచ్చేసిన బాడీ బిల్డర్స్ ను అభినందించి భవిష్యత్తులో పెద్ద స్థాయి పోటీలలో పాల్గొని మన జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహించడమే కాక తన జిమ్, యోగాతో ఎంతో మందిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ కంకిపాటి వెంకటేశ్వరరావును ఎంపీ హరీష్ అభినందించారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

## అమలాపురం స్వామి వివేకానంద జిమ్, యోగా ఆశ్రమం సేవలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మానవత్వంతో ఆలోచిస్తూ, సేవాభావంతో ముందుకు సాగుతున్న శ్రీ స్వామి వివేకానంద జిమ్ అండ్ యోగా ఆశ్రమం మరోసారి తన సేవల గొప్పతనాన్ని చాటుకుంది. సమాజానికి మేలు చేయడమే లక్ష్యంగా నిత్యం రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనేక ప్రాణాలను కాపాడుతోంది. ఆశ్రమం చేపడుతున్న రక్తదాన సేవల్లో భాగంగా, ముక్కామలకు చెందిన సురవరపు భాస్కర్ ఇప్పటివరకు ఆశ్రమం ద్వారా 18 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. హైదరాబాదులో స్థిరపడిన ఆయన, ఎక్కడ ఎవరికి రక్తం అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.ఇటీవల హైదరాబాదు,సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో దారపు రెడ్డి మధులత అనే మహిళకు శస్త్రచికిత్స నిమిత్తం రక్తం అత్యవసరంగా అవసరమైన సందర్భంలో, రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో. ఈ విషయం తెలిసిన వెంటనే ఆశ్రమ సభ్యులు స్పందించి, తక్షణమే రక్తాన్ని సమకూర్చారు. కిమ్స్ బ్లడ్ బ్యాంకులో బి. దుర్గారావు, ఎం. మధు చేతుల మీదుగా బి నెగటివ్ రక్తం అందజేయడంతో ఆ తల్లి, బిడ్డల ప్రాణాలు నిలబడ్డాయి. సమయానికి అందిన రక్తంతో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేయగలిగారు.ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు, యోగా గురువు, ఆయుర్వేద--ఫిజియోథెరపీ వైద్యులు జిమ్ యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రాణాలు కాపాడటమే మా లక్ష్యం. అవసరమైతే ఎక్కడికైనా వెళ్లి రక్తం అందిస్తాం. ఇప్పటివరకు వేల మందికి సేవలు అందించాం. భవిష్యత్తులో ఈ సేవలను లక్షల మందికి విస్తరిస్తాం. చేసేది సేవ, ఇచ్చేది ప్రాణదానం" అని అన్నారు. స్వామి వివేకానంద జిమ్, యోగా ఆశ్రమం చేపడుతున్న ఈ నిరంతర సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తూ, మానవత్వానికి సజీవ ప్రతీకగా నిలుస్తున్నాయి.



# వివేకానందుడి మాటలు, బాటలు యువతకు ఆదర్శం

## రామచంద్రపురం శ్రీ సిటీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** యువతకు స్ఫూర్తి ప్రదాతగా, చైతన్య మూర్తిగా, దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహామనిషి స్వామి వివేకానంద అని డాక్టర్ సందీప్ పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం లో గల శ్రీ సిటీ లో స్వామి వివేకానంద జయంతి వేడుకల ను శ్రీ సిటీ అధినేత తాడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి రామారెడ్డి, డాక్టర్ సందీప్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ కీర్తిని విశ్వవ్యాప్తంగా విస్తరించిన ఘనత స్వామి వివేకానందకు దక్కుతుందని, పిరికి వారిలా ఉండక ధైర్యంగా ముందుకు సాగడం నేర్చుకోవాలనే వివేకానందుని బోధనలను వివరించారు. ఆయన మాటలు, బాటలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిడి సూరారెడ్డి, ప్రగతి రామారెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని శ్రీ సిటీ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానికులు, చిన్నారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని వివేకానందుడికి నివాళులర్పించారు.



# ఫణిచౌదరి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పాపారావు చిన్నబాబు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో పెనికేరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్(ఆంధ్రప్రభ) లంకలపల్లి ఫణికుమార్ చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలమూరు శ్రీమంతుడు శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఫణిచౌదరి నివాసం వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ ను ఆలమూరు ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి వారు ఇరువురు కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫణిచౌదరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పత్రికా సోదరులు ఫణి చౌదరిని ఘనంగా సత్కరించారు. పుట్టినరోజు వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ సచివాలయ ఉద్యోగిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలోని బెండమూర్లంక గ్రామంలో ఓ ఇంటిని ఆక్రమించిన ఘటనపై న్యాయపోరాటం చేస్తున్న బాధితులకు సహకరిస్తున్నానన్న కారణంతో ఏపీ సచివాల ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న కుక్కల నాగేశ్వరరావు తనపై దాడికి పాల్పడ్డాడని అమలాపురం మండలం పాలగుమ్మికి చెందిన దంగేటి వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బెండమూర్లంక గ్రామంలో తమ బంధువు అయిన సానబోయిన శ్రీలక్ష్మికి చెందిన ఇంటిని సదరు సచివాలయ ఉద్యోగి కుక్కల నాగేశ్వరరావు నకిలీ ఇంటిపన్ను, విద్యుత్ బిల్లుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, దీనిపై విచారణ చేపట్టి అడ్డ దారిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న దానిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు బాధితురాలు



దంగేటి వెంకటేశ్వరరావు సహకారంతో ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించిన క్రమంలో ఇంటి పనున్న నకిలీదిగా తేలిందని, దీని ఆధారంగా ఇచ్చిన విద్యుత్తు కనెక్షన్ కుడా చెల్లదని తేలడంతో జిల్లా రిజిస్టర్ విచారణ అనంతరం తప్పుడు రిజిస్టర్‌ను రద్దు చేయించారని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని కుక్కల నాగేశ్వరరావు తమ స్వగ్రామం అయిన పాలగుమ్మి వచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని, అతనితో వచ్చిన కారు డ్రైవర్ తన ఫోన్ లాక్కుని బెదించారిని, ఇద్దరు నీ అంతు చూస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుని సచివాలయ ఉద్యోగి కుక్కల వెంకటేశ్వరరావుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు.



# బెండపూడి ఆశ్రమానికి నెల్లిపూడి వాసుల భూరి విరాళం

## 60 కాటాల బియ్యం, రూ. 2,080 నగదు విరాళం - ఐదేళ్లుగా కొనసాగుతున్న సత్సంప్రదాయం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి పంచాయతీ శివారు తిరుపతి అగ్రహారం గ్రామంలో బెండపూడి సాధువుగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ చిద్వేంకట రామ బ్రహ్మానంద మహర్షి ఆశ్రమానికి నెల్లిపూడి వాసులు సోమవారం భూరి విరాళాన్ని సమర్పించారు. నెల్లిపూడి ఎంపీటీసీ సభ్యుడు పిర్ల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి, నెల్లిపూడి తెలుగు దేశం పార్టీ క్లస్టర్ 7 ఇంచార్జ్ బద్ది వెంకటరమణ, రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. కార్యనిర్వాహక కార్యదర్శి బద్ది రామకృష్ణ సంయుక్త నేతృత్వంలో 60 కాటాల బియ్యం, రూ. 2,080 నగదును విరాళంగా బహూకరించారు. గ్రామంలోని ఔత్సాహిక రైతులు, దాన కర్తల నుంచి గత కొన్ని రోజులుగా సేకరించిన ఈ బియ్యాన్ని రెండు ట్రాక్టర్లలో బెండపూడి ఆశ్రమానికి తరలించి బియ్యం తోపాటు నగదును



కూడా కలపి కానుకలుగా సాధువుకు సమర్పిస్తూఅబశ్రీశ్రీ ఆశ్రమ నిర్వాహక బాధ్యులకు అందించారు. 1968 డిసెంబరు 28 వ తేదీన పుష్య శుద్ధ ఏకాదశి రోజున బెండపూడి సాధువు సజీవ సమాధి అయ్యారు. ఈయనను నేటికీ మహర్షి, సాధువుగా వందలాది మంది పూజిస్తారు.అబశ్రీశ్రీ ఈ నేపథ్యంలో ఆశ్రమంలో నిరంతరం రేయింబవళ్ళు నిర్వహించే సామూహిక అన్నదానాలు, బెండపూడి సాధువు పేరిట అత్యంత ప్రతిష్టా త్మకంగా జరిపే వార్షిక ఆరాధనోత్సవాలకు రాష్ట్రం నలు మూలల నుండి తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు నిర్వహించే మహాన్నదాన కార్యక్రమాలకు సద్వినియోగం చేసే నిమిత్తం ఈ కాను కలను నెల్లిపూడి ప్రజలు అందించారు. బెండపూడి ఆశ్రమానికి బియ్యం, నగదును ఐచ్ఛింగా విరాళాలను ఇవ్వాలని కోరుతూ ఆలయంలో మైకులో ప్రచారం చేస్తారు. రైతులు, ప్రజలు ఇచ్చిన బియ్యం, నగదు కానుకలను దాతల పేరున నమోదు చేసి స్వీకరించి, మైకులో ఆయా విరాళాలను ప్రకటిస్తారు. ఒక పెద్ద మొత్తంలో కానుకలు సమకూరాక వాటన్నింటిని బెండపూడి ఆశ్రమానికి ట్రాక్టర్లపై తరలించి అక్కడ సమర్పిస్తారు. ఈ సంప్రదాయం ఐదేళ్లుగా కొనసాగు తున్నది. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గ్రామ నాయకులు ఈ బృహత్తర భూరి విరాళాల సేకరణ, సమర్పణ కార్యానికి నేతృత్వం వహిస్తారు. ఈ సత్సంప్రదాయ వరవడిలో 2024 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 30 కాటాల బియ్యాన్ని విరాళంగా బహూకరించారు. అది కాస్తా 2025 లో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో గత ఏడాది 60 కాటాలకు చేరింది. ఈ ఏడాది 2026 లో కూడా అంతే మొత్తం బియ్యాన్ని సమర్పించారు. నెల్లిపూడి గ్రామం నుంచి ఈవిధమైన అరుదైన సత్సంప్రదాయం ఐదేళ్లుగా కొనసాగుతూ ఉన్నది. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్న కూటమి

**కడియం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ వారి ఆధ్వర్యంలో కడియం నుండి జేగురుపాడు వరకు సిసి మరియు బిటి రోడ్డు, కడియపులంక నుండి వీరవరం వయా పొట్టిలంక సిసి రోడ్డుకు అడిషనల్ ప్లాన్ నుండి 3.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయిన సందర్భంగా పొట్టిలంక, కడియపుసావరం గ్రామాలలో నూతన రోడ్లు నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అలాగే మడికి నుండి మర్నిపాడు వరకు వయా దుళ్ల 38 లక్షల రూపాయలు రోడ్డు మరమ్మతులకు మంజూరైన సందర్భంగా దుళ్ల గ్రామంలో మరమ్మత్తుల పనులను ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రారంభించారు. కడియపుసావరం గ్రామంలో సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈరోజు 3.48 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశామని, కడియం నుండి వెలగతోడు వరకు వెళ్లే ప్రధాన రహదారి నూతన నిర్మాణం చేసేందుకు 6.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ అయిన వెంటనే త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీల్లో



ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, వైస్ ఎంపీపీలు పంతం గణపతి, కలిదిండి గోవింద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, సర్పంచులు అన్నందేవుల చంటి, వెంకటేశ్వరరావు, గట్టి సుబ్బారావు, చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, వాసిరెడ్డి బాబి, కొత్తపల్లి శ్రీరామ్, గుర్రపు సత్యనారాయణ, నాగిరెడ్డి రామకృష్ణ, వట్టికూటి దత్తుడు, తూము శ్రీను, సూరపురెడ్డి భరత్, చిట్టూరి అమ్మిరాజు, ముమ్మిడి నాగేశ్వరరావు, గుత్తుల హరిప్రసాద్, వరగోగుల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రుద్రయ్య, మర్రెడ్డి రమేష్, కంటిపూడి శ్రీను, శీలం రవి, కలిదిండి సత్యనారాయణ, కాయల సత్యనారాయణ, మల్లు శివ, డి.ఈ సాయి సతీష్, ఎమ్మార్వో సునీల్, ఎంపీడీవో రమేష్, జే.ఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటలు, గుండాటలు, కోడిపందాలు, అశ్లీల నృత్యాలు నిషేధం

## నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైనా చర్యలు తప్పవు

## లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టంను ప్రజలు వినియోగించుకోవాలి - ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య

**బొమ్మూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక బొమ్మూరు పోలీస్ స్టేషన్ నందు సోమవారం సాయంత్రం ఈస్ట్ జోన్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి.విద్య పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బి. విద్య మాట్లాడుతూ, నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పండుగను ప్రజలు సుఖ శాంతులతో జరుపుకోవడానికి పలు సూచనలు పాటించవలిసిందిగా ఆమె కోరారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఈ సంక్రాంతి పండుగ సమయంలో ప్రజలు ఎవరూ చట్ట విరుద్ధమైన పేకాటలు, గుండాటలు, కోడిపందాలు, అశ్లీల నృత్యాలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనరాదు. అటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొన్న మరియు నిర్వహించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును. చట్టవిరుద్ధమైన పేకాటలు, గుండాటలు, కోడిపందాలు,



అశ్లీల నృత్యాలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ప్రదేశము లేక స్థల యజమానుల మీద కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడును. పండుగ సెలవుల్లో ఇంటి దొంగతనాలను నివారించడానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎల్ హెచ్ ఎం ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) ను వినియోగించుకోవాలి. ఈ సౌకర్యం పూర్తిగా ఉచితము. కావున ప్రజలు ఈ యొక్క పోలీసు సేవలను వినియోగించుకొని తమ యొక్క విలువైన సామాగ్రిని క్షేమంగా ఉంచుకోగలరు. సెలవుల కోసం మీ ఇంటి నుండి బయలుదేరేటప్పుడు మీ ఆభరణాలు మరియు విలువైన వస్తువులను భద్రపర్చుకోవలెను. మీ ఇంటి చుట్టుపక్కల ప్రదేశములలో అనుమానముగా తిరుగుతున్నవారి సమాచారము దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి తెలియచేయండి. బైక్,కార్ నడిపే వారు హెల్మెట్ ,సీట్ బెల్ట్ తప్పక పెట్టుకోవాలి, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వారి గమ్యమును సురక్షితముగా చేరుకోవాలి. పండుగ రద్దీలో ప్రయాణములు చేసేవారు వారి యొక్క నగలు, నగదు, ఫోన్లు, ఇతర వస్తువుల ను జాగ్రత్తగా చూసుకోవలెను. అత్యవసర సమయములో డయల్ 100 లేక 112 కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయము పొందగలరు. ఈ సమావేశంలోబొమ్మూరు సిఐ, ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లా స్థాయి సాంప్రదాయ క్రీడల పోటీలు

## సంక్రాంతి పండుగ సందర్భంగా గోడప్రతిని ఆవిష్కరణ - ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నేడు ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహణ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా స్థాయి సాంప్రదాయ క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ పోటీలు 13-01-2026 (మంగళవారం) ఉదయం 8.30 గంటల నుంచి రాజమహేంద్రవరం నగరంలోని ప్రభుత్వ ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలతో ప్రజల్లో సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని పెంచడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, తూర్పు గోదావరి జిల్లా ఉత్తర్వుల మేరకు ఈ పోటీలను తూర్పు గోదావరి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అధికారి డి.ఎం.ఎం. శేషగిరి తెలిపారు.

**ఈ పోటీల వివరాలు..**

మహిళలకు : స్కిప్పింగ్ రోప్ (తాడాట), తొక్కుడు బిళ్ల పురుషులు అండ్ మహిళలకు : కర్రసాము, టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు)

పురుషులకు : ఏడు పెంకులాట, గాలిపటాల పోటీలు

నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి,అదనపు ఎస్పీ ఎల్. చెంచురెడ్డి, ఆర్డీవో ఆర్ కృష్ణనాయక్, జిల్లా స్పోర్ట్స్ అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి,పీఆర్వో ఎమ్ లక్ష్మణా చార్యులు,డి. ఈ.వో కె వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

## శాసనసభ్యులు పంతం నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద మత్స్య శాఖ అధికారి ఆధ్వర్యంలో కరప మండలం కొంగోడు గ్రామము నకు చెందిన నొక్కు శివప్రసాద్ అను చేపల వ్యాపారస్తుడుకి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకము ద్వారా 4 ఆక్సిజన్ సిలిండర్లు మరియు 4 వాటర్ డ్రమ్స్ (వెయ్యి లీటర్లు)తో కూడిన లైవ్ ఫిష్ ట్రాన్స్ పోర్ట్ (నాలుగు చక్రాల వాహనం) ఎమ్మెల్యే పంతం నానాజీ , శాసన మండలి సభ్యురాలు శ్రీమతి కర్రీ పద్మశ్రీ ,కూటమి నాయకులతో కలిసి లబ్ది దారునికి అందించారు.. దీని విలువ 16,40,000/, రూపాయలు లబ్ది దారుని వాటా రూ 6,56,000/-(40 %), ప్రభుత్వ రాయితీ రూ 9,84,000/-(60%).. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నూరుకుర్తి వెంకటేశ్వరరావు, బోళ్ల కృష్ణ మోహన్,వల్లూరి రాజా, బోగిరెడ్డి కొండబాబు, ముద్రగడ రమేష్ , నల్లే ప్రసన్న,రామకృష్ణ, యాళ్ల పండు,జీని శ్రీను,ఆకుల మణి , రమణ ,కిషోర్,సంతోష్ ,మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు స్వామి వివేకానంద...!

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని సిబ్బంది వీధి రామాలయం వద్ద భారతీయ సన్యాసి, తత్వవేత్త స్వామి వివేకానంద 168 వ జయంతోత్సవం, భారత జాతీయ యువజన దినోత్సవాలను సోమవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా



నరేంద్రుని చిత్రపటానికి పూల మాలలను వేసి, జ్యోతి ప్రజ్వలనం చేసి, వివేకానందుని దివ్య స్మృతికి ఘన నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా శంఖవరం గ్రామ విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు జట్లా లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో విశిష్ట అతిథి కాకినాడ జిల్లా విశ్వ హిందూ పరిషత్తు పూర్వ కార్యదర్శి మేకల కృష్ణ మాట్లాడుతూ... భారతీయ చరిత్ర, సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన నవయుగ వైతాళికుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత మన భారత దేశానికి కావాలి. ఇలాంటి వారు వంద మంది ఉన్నా చాలు ఈ ప్రపంచాన్నే మార్చేయ వచ్చని వివేకానంద యువతలో జాతీయ భావాన్ని రేకెత్తించారు. యువత నైపుణ్యాభివృద్ధిని బట్టే భారతదేశ అభివృద్ధి జరుగుతుంది. నేటి ఆధునిక భారత దేశంలో మనందరికి సనాతన మార్గమే శిరోధార్యమని సాటి చెప్పిన హిందూ ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానందుడు అని కీర్తించారు. స్వామి వివేకానంద చెప్పిన విధంగా ప్రతీ ఒక్కరూ కూడా తమ జీవన గమనాన్ని, భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని మేకల కృష్ణ పిలుపును ఇచ్చారు. ఆహూతులు అందరికీ స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వ హిందూ పరిషత్తు ప్రచార ప్రముఖ్ రేవాడ రామలింగేశ్వరరావు, ప్రత్తిపాడు ఖండ కార్యవహక్ మొండి వీర వెంకటరమణ, శంఖవరం విశ్వ హిందూ పరిషత్తు మహిళా అధ్యక్షురాలు సురకాసుల యశోద, కార్యదర్శి కర్రి అమ్మాజీ, సఖిరెడ్డి పాపారావు, రేలంగి ఏసుబాబు, సకిరెడ్డి నాగు, మరోతి సూరిబాబు, అద్దాల పాపాచారి, పాలపర్తి రాములు, వెదురుపాక గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంటుకు రూ. 10,000 నగదు విరాళం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో పి.జయరామ్, కొయ్యా ఉమామహేశ్వరరావు జ్ఞాపకార్థం నిర్వహిస్తోన్న ఎన్.పి.ఎల్. క్రికెట్ టోర్నమెంటుకు స్థానిక జనసేన పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) రూ. 10,000 నగదును సోమవారం విరాళంగా అందించారు. గ్రామంలో జనసేన పార్టీ తరఫునఅబశ్రీశ్రీ స్వచ్ఛందంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బుజ్జి ఇప్పటికి దాదాపుగా రూ. కోటి రూపాయల వ్యయంతో విలువైన సేవలను అందించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్థానిక బాలురు ఆడుకోడానికి వాలీబాల్ కిట్టును బహూకరించారు. అలాగే తాజాగా ఈ ఎన్.పి.ఎల్. క్రికెట్ టోర్నమెంటుకు కూడా రూ. 10,000 నగదును బహుమతిగా అందించారు.అబశ్రీశ్రీ ఈ టోర్నమెంట్ క్రికెట్ ఆటగాళ్లు బృందాలను కెప్టెన్లనూ కలిసి శుభాకాంక్షలు తెలిపి, అభినందించి వారిని వెన్ను తట్టి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి జనసేన నాయకులు తలపంటి బలరాము, పిర్ల మురళీకృష్ణ, తలపంటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బోండా సూర్యారావు

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం కరప గ్రామం హైస్కూల్ ఆవరణంలో ఉన్న వివేకానందుడు విగ్రహానికి వివేకానంద స్వామి163వ జయంతి సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ బోండా సూర్యారావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



తదానంతరం ఆయన మాట్లాడుతూ మన భారతదేశ ఖ్యాతిని సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప రుషిశ్వరుడు మన స్వామీజీ అని, ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని, ఆయన జన్మదినాన్ని మన ప్రభుత్వం జాతీయ యువత దినోత్సవం గా ప్రకటించింది అని తెలిపారు. ఈ కార్యక్రమం కరప మండలం మాజీ సర్పంచ్ తాతీలు ఆధ్వర్యంలో జరిగింది.. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ సొసైటీ ప్రెసిడెంట్ దూడల నారాయుడు, అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆర్గనైజర్ జెల్ల శివకుమార్, వైసిపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం అనివార్యమని - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు - రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ - ద్విచక్ర వాహనదారులతో ర్యాలీ

**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎన్.ఆర్.ఎస్.ఎం-2026 కార్యక్రమాన్ని సోమవారం కొవ్వూరులో నిర్వహించారు. కొవ్వూరు ఏపీఎస్ఆర్టీసీ బస్‌స్టాండ్ సెంటర్ నుంచి నగర వీధుల గుండా రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి వరకు ద్విచక్ర వాహనదారులతో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం శాసన సభ్యులు స్వయంగా ద్విచక్ర వాహనంపై ర్యాలీలో పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం అనివార్యమని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, చిన్న పిల్లలకు భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కె.వి.వై.ఎస్. ప్రసాద్, సి.హెచ్. సంపత్ కుమార్, ఎం. రవి కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. లక్ష్మీ ప్రవీణ, స్థానిక డీఎస్పీ జీ. దేవకుమార్, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వం, ఎస్ఐ అలెగ్జాండర్, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు కాంతామణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.





### 14న అయ్యప్ప స్వామి

# తిరువాభరణ మహోత్సవం, జ్యోతి దర్శనం

### శ్రీ ధర్మ శాస్త్రా ఆధ్యాత్మిక కేంద్రం ధర్మకర్తల వెల్లడి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పవిత్రగోదావరి చెంతన దివంగత జక్కంపూడి రామ్మోహన్ రావు సంకల్పంతో రూపు దిద్దుకున్న అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతియేటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామివారి ఆభరణాలతో తిరువాభరణ మహోత్సవం నిర్వహించ బోతున్నారు.శ్రీ ధర్మ శాస్త్రా ఆధ్యాత్మిక కేంద్రం ధర్మకర్తలు జక్కంపూడి విజయలక్ష్మి, చల్లా శంకరరావు, పొలసానపల్లి హనుమంతరావు, తదితరులు ఆలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ తన భర్త రామమోహన రావు సంకల్పంతో రూపుదిద్దుకున్న అయ్యప్ప ఆలయం ఎక్కడలేని విధంగా జీవనది గోదావరి చెంతన ఉండడం గొప్ప విషయమన్నారు. శబరిమలై అయ్యప్ప సన్నిధి తరహాలో ఇక్కడ కూడా కార్యక్రమాలు చేస్తున్నామని, ముఖ్యంగా సంక్రాంతికి తిరువాభరణ మహోత్సవం, జ్యోతి దర్శనం కూడా జరిపిస్తున్నామని ఆమె గుర్తుచేసారు. జనవరి 14న ఉదయం ప్రకాశం నగర్‌లోని తమ నివాసం దగ్గర తిరువాభరణాలకు పూజలు నిర్వహించి,మధ్యాహ్నం 2.15 గంటలకు ప్రకాశం నగర్ దానవాయిపేట బైపాస్ రోడ్డు లోని బళ్ళ సత్య నారాయణ స్వామి,రాధామాధవి దంపతుల ఇంటి నుండి తిరువాభరణాలతో ఊరేగింపు నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి చెప్పారు.కేరళ పంచారి మేళం వాయిద్యాలు, కోలాటం, డోలు సన్నాయి, మేళ తాళాలు, మాలధారులైన స్వాములతో ఊరేగింపు బయలుదేరుతుందని తెలిపారు. జాంపేట,నందం గనిరాజు జంక్షన్, కంబాలచెరువు జక్కంపూడి చౌక్, దేవీచౌక్, లక్ష్మీవారపు పేట, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, డీలక్స్ సెంటర్, విశ్వేశ్వర స్వామి ఆలయం మీదుగా సాయంత్రం 6గంటలకు అయ్యప్ప ఆలయానికి చేరుకుంటారని వివరించారు. తిరువాభరణాలు 6.15 గంటలకు అలంకరిస్తారని అనంతరం దర్శనం 6.45 గంటలకు మకరజ్యోతి దర్శనం ఉంటాయని వివరించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పుష్కరాల నాటికి మరిన్ని హంగులు సమకూర్చి ఈ ఆలయాన్ని అందరూ సందర్శించేలా తీర్చిదిద్దనున్నట్లు విజయలక్ష్మి చెప్పారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ విజయదశమి నుంచి సంక్రాంతి వరకూ అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తూ వస్తున్నామని ఈ ఏడాది ఒక లక్షా 45వేలమంది భక్తులకు అన్నప్రసాదం అందించామని చెప్పారు. ఎంతోమంది దాతలు నగదు రూపంలో, చెక్కు రూపంలోనే కాకుండా పెరుగు, కూరగాయలు, నిత్యావసర వస్తువుల రూపంలో విరాళాలు ఇచ్చారని ఆయన తెలిపారు. అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకే కాకుండా శివమాల, దుర్గామాల, శ్రీ వేంకటేశ్వర స్వామి మాల ఇలా మాలధారణ చేసినవారందరికీ ఉచితంగా భోజన వితరణ చేశామని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చొరవతీసుకుని ఆఫీసు పైభాగంలో దాతల సాయంతో డార్మెటరీ నిర్మాణం చేపట్టారని, అలాగే అయ్యప్ప మాలధారణ సమయంలో శివాలయం లేదని భక్తులు భావించడం తో పొలసానపల్లి హనుమంతరావు సహకారంతో శివాలయం నిర్మించామని, అలాగే మన్యం బాబ్జి సౌజన్యంతో వీరభద్రుని ఆలయం కూడా నిర్మాణం అవుతోందని తెలిపారు. అలాగే దుర్గాదేవి ఆలయం కూడా నిర్మించనున్నట్లు తెల్పారు. పొలసానపల్లి హనుమంత రావు మాట్లాడుతూ దివంగత జక్కంపూడి రామ మోహనరావు సంకల్పంతో రూపుదిద్దుకున్న ఈ ఆలయంలో ధర్మకర్తగా ఉండడం తాను చేసుకున్న అదృష్టమని అన్నారు. కృష్ణా జిల్లా ఉంచి వంటవాళ్ళను తీసుకొచ్చి శుచిగా, శుభ్రంగా భక్తులకు అనువైన భోజనాన్ని అందించామని తెలిపారు. బళ్ళ సత్యనారాయణ మాట్లాడుతూ తన ఇంటి నుంచి తిరువాభరణ మహోత్సవం నిర్వహించే అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**పలువురు విరాళాలు ..**

ఈసందర్భంగా అన్నదానానికి సీమకుర్తి మదన్ కిషోర్ రూ 51వేల 116 రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో అందజేసారు. అలాగే సబ్బెళ్ల జనార్ధన రెడ్డి మణిమాల దంపతులు రూ.50వేల విరాళం ప్రకటించి,తొలిదశలో రూ 25వేలు అందజేసారు. అదేవిధంగా తుమ్మలపల్లి కళ్యాణ్ చక్రవర్తి తరపున రూ 50వేలు విరాళం ప్రకటించి,ముందుగా రూ 25 వేలు శ్రీనివాస్,పుష్పవతి దంపతులు అందజేశారు.

**వంటమాస్టర్ శ్రీకాంత్‌కి సత్కారం ..**

దసరా నుంచి భక్తులకు శుచిగా, శుభ్రంగా భోజనం వండినందుకు వంట మాస్టర్ శ్రీకాంత్ ని దుశ్శాలువతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేసారు. చల్లా శంకరరావు తనవంతుగా రూ 5వేల రూపాయలను బోనస్ గా అందజేసారు. వాలంటరీగా సేవలు చేసిన వాళ్లకు శంకరరావు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

**13న అయ్యప్ప పడిపూజ...**

కాగా ఈనెల 13వ తేదీన గురుస్వాముల ఆధ్వర్యంలో ఆలయం దగ్గర అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించనున్నట్లు ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు. పెద్దఎత్తున స్వాములు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమంది మోహనరావు, చలపతి గురుస్వామి,అయ్యల గోపి, దవులూరి రామకృష్ణ, మన్నె సుబ్బారావు, బాలనాగు సుభాష్,పిచ్చుక సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### మండలంలోని పలు సమస్యలపై

# స్వరమెత్తిన సర్వసభ్య సమావేశం

**రాయవరంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం 1.93 కోట్లు నిధులు**
**నీటి సంఘాల, సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు సమయ పాలన పాటించాలి**
**నియోజకవర్గ వ్యాప్తంగా విలీనంకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు : మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ**







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలో ప్రధాన సమస్యగా ఉన్న వీధి కుక్కల నియంత్రణ విషయంలో చేపట్టవలసిన చర్యల విషయమై మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి చర్చలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో, మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం పలు సమస్యల పరిష్కార దిశగా సాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో లో భాగంగా మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మణికంఠ మాట్లాడుతూ మాచవరం వైద్య కేంద్రంలో పాము,కుక్క,ఎలుక కాట్లకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే రైతులు, ఇతర పరిస్థితులు నిమిత్తం ఆసుపత్రి 24 గంటలు తెరిచే ఉంటుందని, సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు. ముఖ్యంగా చెల్లూరు గ్రామం నుండి ప్రతిరోజు కుక్క కాటుకు గురై అధిక సంఖ్యలో వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వస్తున్నారని తెలపగా, స్థానిక శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సంభందిత వెటర్నరీ అధికారి డాక్టర్ అనిత కుమారి తో మాట్లాడి వీధి కుక్కల నియంత్రణ విషయంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపి కుక్కలకు కుటుంబ నియంత్రణ చేపట్టేందుకు ఆలోచనలు జరిపారు. అనంతరం మండల తహశీల్దార్ బి.వి భాస్కర్ మాట్లాడుతూ మండలంలో 11,808 రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలలో రైతులకు 89.7 శాతం రైతులకు అందజేశామన్నారు. మిగిలినవి చిన్నచిన్న పొరపాట్లు, దూర ప్రాంతాల్లో ఉన్న రైతులకు అందకపోవడం వంటి కారణాలతో అందించలేదని వివరించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య కుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికి కులాయి అందించే క్రమంలో ప్రజల నుండి ఎదురవుతున్న పలు సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా ప్రయత్నాలు ఆలోచించారు. డివైఈఓ రామలక్ష్మణమూర్తి విద్యా వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రయోజనాలను వివరించారు. గ్రామంలోని పాడైపోయిన రహదారులకు 6 కోట్ల రూపాయల నిధులతో పనులను చేపట్టనున్నట్లు ఇంజనీరింగ్ అధికారి వివరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మండల కేంద్రమైన రాయవరంలో ప్రభుత్వ ఆసుపత్రి నిమిత్తం 1.93 కోట్లు నిధులు మంజూరు చేయబడ్డాయని ప్రజాభీష్టం మేరకు, నిర్ణయించిన ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. నీటి సంఘాల, సహకార సంఘాల అధ్యక్షులు ,తదితర సభ్యులు సమయ పాలన పాటించాలని, కార్యక్రమం ముగిసిపోయే సమయంలో నామమాత్రంగా హాజరైతే ఉపయోగం లేదని హితవు పలికారు. మండపేట నియోజకవర్గం రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం పట్ల నియోజకవర్గంలోని 43 గ్రామ పంచాయతీలు, మూడు మండల ప్రజా పరిషత్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు నూతన సంవత్సర బహుమానంగా తూర్పుగోదావరి జిల్లా పేరును అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభలోని ప్రజా ప్రతినిధులు అధికారులు శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సన్మాన సత్కార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆయా శాఖల అధికారులు, రాయవరం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి సిద్ధమైన బరులు

**- హైకోర్టు కీలక నిషేధ ఆదేశాలు**
**- పందాలకు సై అంటూ కోడి కత్తులను నూరుతున్నా పందెం రాయుళ్ళు**
**- అధికార యంత్రాంగం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతుందా..?**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్రాంతి కీ సిద్ధమవుతున్న బరులు. సంక్రాంతి పండుగ కోడి పందెలకు, జూదాలకు, గుండాటలకు నిలయంగా మారానుందా. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం సంక్రాంతి సంబరాల్లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సాంస్కృతిక సంక్రాంతికి ప్రతి ఒక్కరు దోహదపడాలని, సంక్రాంతి పండుగ అంటే కోడిపందాలు,జుధాలకు పేకాటలకు, మాత్రమే పరిమితం కాకూడదని అయన అన్నారు. కోడి పందాలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జరిచేసింది. జూద, జంతు హింస నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేయాలని,బరులపై సమాచారం అందితే వెంటనే చర్యలుతీసుకోవాలని, అవసరమైతే 144 సెక్షన్ విధించాలని కోడి పందాలు, జూదంలో సొమ్మును సీజ్ చేయలనీ కలెక్టర్లు, ఎస్పీలకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీన్ని పోలీస్ వారు పరిగణలోకి తీసుకుంటారా లేదా కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తారా అనేది చర్చాంశంగా మారింది. పందెం రాయుళ్ళు ఐతే పందాలకు సై అంటూ కోడి కత్తులను నూరుతున్నారు. నిబంధనలను అతిక్రమించి బరులని ఏర్పాటు చేసి కోడి పందేలు,జుధాలు నిర్వహిస్తే వారిపై జంతు నిరోధక చట్టం 1960, జూద నిరోధక చట్టం 1974 కింద చర్యలు తీసుకోవాలని అధికారులకు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎంత కఠినాది కఠినమైన నిరోధక చట్టాలు పెట్టిన,ఎన్ని విశ్వ ప్రయత్నాలు చేసిన ఎటువంటి పురోగతి ఉండబోదని వ్యవస్థలన్ని రాజకీయ వత్తిళ్లకు తలోగ్గక తప్పదని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మండపేట నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 20 కీ పైగా బరులు నిర్వహిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం. ఏది ఏమైనా అధికార యంత్రాగం కోడిపందాలను నిలవరిస్తుందా లేక రాజకీయ ఒత్తిళ్లకు తలగ్గుతుందా అనేది వేచి చూడాల్సిందే.

### రాజానగరం పరిధిలో కోడిపందాలు ఆపకపోతే

# మహిళలతో అడ్డుకుంటాం..

**నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేయాలి - ఖండవల్లి లక్ష్మీ హెచ్చరిక**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హైకోర్టు తీర్పును తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ రాష్ట్రాల చైర్పర్సన్, టిడిపి ఎస్సీ సెల్ మహిళా విభాగం కార్యదర్శి ఖండవల్లి లక్ష్మీ డిమాండ్ చేశారు.సోమవారం ఆమె తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీని కలిసి కోడిపందాలు, జూదం, గుండాటలను నివారించాలని ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకుంటున్నారని అయితే కోడిపందాలు, జూదం, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం వలన మహిళలకు తమ భర్తలు దూరం అవుతున్నారని పలువురు మహిళలు తనకు ఫిర్యాదు చేశారని వివరించారు.కోర్టు నిబంధనల ప్రకారం కోళ్లకు కత్తులు కట్టకుండా పందాలు వేయాలని నిర్బంధంలో ఉన్నప్పటికీ రాజానగరం పరిధిలో కొందరు కూటమి నాయకులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కోడిపందాలు, గుండాట నిర్వహించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. రూ 13 లక్షల కు పాట పెట్టుకుని కొబ్బరికాయలు కొట్టి కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాజానగరం నియోజవర్గం బరువులను దివాన్ చెరువు గ్రామంలోని కొందరు మహిళలు తన వద్దకు వచ్చి తన భర్తలు కోడిపందాలు గుండాట నిర్వహించడం వలన వేలాది రూపాయలు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కోడి పందాలు నిర్వహించడం ఆపకపోతే మహిళలు తో కలిసి పందేలు జరిగే ప్రాంతంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు . నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.ఈ పాత్రికేయుల సమావేశంలో కూటమి నాయకులు బొడ్డపాటి నాగేశ్వరావు పాల్గొన్నారు.

# విజయదుర్గా పీఠాధిపతి గాడ్ జన్మదిన వేడుకులకు ఘనంగా ఏర్పాట్లు

**- గాడ్ సమక్షంలో కరపత్రం విడుదల చేసిన పీఠం ప్రతినిధులు**
**- 17 నుండి 19 వరకూ వేడుకలు, పలు కార్యక్రమాలు**
**- భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చిన నిర్వాహకులు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం వెదురుపాక శ్రీ విజయదుర్గా పీఠాధిపతి గాడ్ 90వ జన్మదిన వేడుకలు ఈనెల 17, 18, 19 తేదిల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వి.వి బాపిరాజు, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ (బాబి) లు తెలిపారు. పీఠాధిపతి గాడ్ సమక్షంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొలుత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 17 ఉదయం 10 గంటలకు తమిళనాడు రాష్ట్రం అరుణాచల క్షేత్ర వేద పండితులచే పార్వతి పరమేశ్వరుల కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు.అదే రోజు సాయంత్రం 6 గంటలకు తిరుమల తిరుపతి వేదపండితులచే శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం జరుగుతుందన్నారు. 18వ తేది శ్రీరంగం వేదపండితులచే శ్రీ గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం,సాయంత్రం అమ్మవారికి గులాబీ అర్చనలు, హారతులు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 19న గాడ్ జన్మదినం పురస్కరించుకుని ఉదయం 5 గంటలకు భక్తుల ఆధ్వర్యంలో గాడ్ కు భక్తుల మంగళహారతులు,పాదపూజ జరుగుతుందన్నారు. అనంతరం జన్మదిన వేడుకలు ప్రారంభమౌతాయని వివరించారు. గాడ్ జన్మదిన వేడుకల్లో భక్తులంతా పాల్గొనాలని అడ్మినిస్ట్రేటర్ బాపిరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకట కామేశ్వరి. బలిజేపల్లి రమ, పెదపాటి శ్రీనివాసమూర్తి, సత్యకనకదుర్గ, బుజ్జి, పీఠం పీఆర్వో బాబి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు**
**వివేకానంద జీవితం యువతకు ఆదర్శప్రాయం - విష్ణుసేన అధ్యక్షులు అంగర జనార్ధనాచార్యులు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని విష్ణుసేన అధ్యక్షులు అంగర జనార్ధనాచార్యులు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, వెదురుపాక గ్రామంలో గల శ్రీ దేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగర జనార్ధనాచార్యులు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన స్ఫూర్తితో దేశ కీర్తి దశ దిశలా వ్యాపించేలా నిలవాలన్నారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో విజేతలైన వి.యశ్వంత్, వి. వినయ్ దుర్గా నాగసాయి, వ్యాసరచన పోటీల్లో విజేతలైన కె.శ్రీగీతా పావని, ఎం.సత్య భువన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎన్. శరణ్య సత్య సంతోషిణి, వి.ఆర్య సుబ్రహ్మణ్యం తదితరులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విష్ణుసేన సభ్యులు జి.శివన్నారాయణరెడ్డి, ఎం.వెంకట రామారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం మండలంలో గోకులం షెడ్డును

# ప్రారంభించిన శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన జొన్నలగడ్డ శ్రీనివాస్ గోకులం షెడ్, గద్దె వీర ప్రభాకర్ పశువుల షెడ్డు (గోకులం) లను, చినకొండేపూడి గ్రామంలో పల్లె పండుకు వారోత్సవాలు 2.0 లో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన కోనే నేలవేణికి చెందిన గోకుల షెడ్డులను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో గోవుల సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు విజన్ తో,ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో రైతులందరికీ మేలు జరగాలని,అలాగే పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని, పల్లెలు పచ్చగా ఉండాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమం పట్ల రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారని.ఇది మంచి ప్రభుత్వం అని రైతులు కొనియాడుతున్నారన్నారు. సంక్రాంతి మాకు ముందే వచ్చింది. గోకులం షెడ్ నిర్మాణంలో పశువులకు నీటి కుండీలు, దాణా తినడానికి సదుపాయాలు ఏర్పాటు చేసారని రైతులు పేర్కొన్నారన్నారు.. రాజానగరం నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి రైతులందరూ ఈ గోకులాల ద్వారా పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చెంది రానున్న రోజుల్లో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా రైతులందరూ మరింత ఆదాయం పొందాలని ఆశిస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేసారు. గోకులాలను మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి మరొక్క సారి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అమెరికా చేతిలో దెబ్బలు..

# దిగొచ్చిన ఇరాన్..

## ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు..




అంతర్గత తిరుగుబాటుతో సతమతమవుతున్న ఇరాన్ నాయకత్వం దిగొచ్చినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యకు సిద్ధమవుతోందని వార్తలు వస్తున్న వేళ ఆ దేశ నాయకులు తనకు ఫోన్ చేశారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా చేతిలో దెబ్బలు తిని ఇరాన్ నేతలకు విసుగు వచ్చి ఉంటుందని, అందుకే వెనక్కి తగ్గారని ట్రంప్ ఎద్దేవా చేశారు. త్వరలోనే ఇరాన్ నాయకులతో సమావేశం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. 'ఇరాన్ నాయకులు నిన్న నాకు ఫోన్ చేశారు. మాతో వారు చర్చలు జరపాలనుకుంటున్నారు. అక్కడి నాయకులు పరిమితులు దాటి హింసతోనే దేశాన్ని పరిపాలిస్తున్నారు. ఆ దేశ పరిస్థితిని మేం నిశితంగా గమనిస్తున్నాం. సమస్య పరిష్కారం కోసం అందుబాటులో ఉన్న బలమైన ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నాం. ఇరాన్ నాయకులను కలవడానికి ముందే మేం చర్యలు తీసుకోవాల్సి రావొచ్చు. ఏదేమైనా ఇరాన్ నాయకులతో ఒక సమావేశం మాత్రం ఉంటుంది' అని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం గురించి కూడా ట్రంప్ స్పందించారు. శాటిలైట్ ద్వారా ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించడం గురించి స్పేస్ ఎక్స్ అధినేత ఎలన్ మస్క్‌తో మాట్లాడాలనుకుంటున్నట్టు తెలిపారు. కాగా, ఇరాన్‌లో జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటివరకు 544 మంది వరకు చనిపోయినట్టు సమాచారం. వీరిలో 48 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఇప్పటివరకు 10 వేల మందికి పైగా నిరసనకారులను ఇరాన్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది.

ప్రధాని మోదీ తర్వాత దేశంలో

# అత్యున్నత భద్రత కలిగిన నాయకుడు ఎవరో తెలుసా?



ప్రతి దేశంలో అత్యున్నత భద్రత కలిగిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే.. వారు ప్రధాన మంత్రులు. వారికి ఆదేశంలోనే అత్యున్నత భద్రత ఉంటుంది. వారు ఎటు వెళ్లినా వాళ్ల చుట్టు నాలుగంచెల సెర్క్యూరిటీ ఉంటుంది. అలానే మన దేశ ప్రధానికి చూట్టూ ఎప్పుడూ కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. అయితే చాలా మందికి వచ్చే డౌట్ ఏమిటంటే.. దేశంలో ప్రధాని మోదీ తర్వాత అత్యంత భద్రత కలిగిన నాయకుడు ఎవరని.. మీకు ఆ డౌట్ ఉంటే సమాధానం ఇక్కడ తెలుసుకోండి. భారతదేశంలోని ముఖ్యమైన నాయకుల భద్రతా వ్యవస్థ బహుముఖంగా ఉంటుంది. దేశంలోని నిఘా సంస్థల నివేదికలు, ఆ వ్యక్తి ఉన్న ముప్పుస్థాయి ఆధారంగా ఆ నాయకులకు భద్రతా వర్గాలు కేటాయిస్తారు. అదేవిధంగా, ప్రధానమంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, ఇతర ముఖ్యమైన నాయకులకు వేర్వేరు భద్రతా దళాలను కేటాయిస్తారు. ఈ వ్యవస్థ కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయంతో పనిచేస్తుంది.

**భారత ప్రధానమంత్రి భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు?**

భారత ప్రధాని భద్రత బాధ్యత మొత్తం ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌పై ఉంటుంది. దేశంలో ప్రత్యేక శిక్షణ పొందిన ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్‌పిజి దేశంలోనే టాప్‌లో ఉంటుంది. అందుకే వీరే ప్రధానికి సెక్యూరిటీగా ఉంటారు. ప్రధాని ఎక్కడికి వెళ్లినా సంబంధిత రాష్ట్ర పోలీసు దళాలతో పాటు ఎస్‌పిజి కూడా భద్రతా ఏర్పాట్లలో పాల్గొంటుంది.

**నాలుగు అంచెల భద్రతా జోన్**

ప్రధానమంత్రి చూట్టూ భద్రత ఎప్పుడూ నాలుగు అంచెలుగా విభజించబడి ఉంటుంది. మొదటి స్టేజ్‌లో ఎస్‌పిజి అంగరక్షకులు ప్రధాన మంత్రికి అత్యంత సమీపంలో పనిచేస్తారు. రెండవ స్టేజ్‌లో ఎస్‌పిజి కమాండోలు ఉంటారు. వీరు ప్రధాని కూర్చునే వేదిక, పరిసర ప్రాంతాలను పూర్తిగా కవర్ చేస్తారు. మూడవ స్టేజ్‌లో సాధారణంగా బ్లాక్ క్యాట్ కమాండోలు ఉంటారు. వీరు అత్యవసర పరిస్థితుల్లో మోహరిస్తారు. ఇక పోర్త్ స్టేజ్‌లో పారామిలిటరీ దళాలు, స్థానిక పోలీసులు భద్రతా ఉంటుంది. వీరంతా అనుక్షణం పరిసర ప్రాంతాలను డేగ కళ్లతో పరీక్షిస్తూ ఉంటారు. అచితే గతంలో మాజీ ప్రధానులు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఎస్‌పిజి భద్రత కల్పించారు. కానీ చట్టంలో కొత్త సవరణ తర్వాత, ఈ ఉన్నత స్థాయి భద్రత అనేది కేవలం ప్రధానమంత్రికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించబడింది.

**బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు**

ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడికి వెళ్లిన ఆయన బుల్లెట్ ప్రూఫ్ కారులోనే వెళ్తారు. ఎందుకంటే ఆయన కాన్వాయ్‌లో ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, నిఘా పరికరాలు ఉంటాయి. అందువల్ల, ఒక సాధారణ పర్యటనలో, దాదాపు వంద మంది భద్రతా సిబ్బంది పాల్గొంటారు.

**మోదీ తర్వాత అత్యున్న భద్రత కలిగిన నాయకుడు**

ఇక దేశ ప్రధాని తర్వాత అత్యున్నత భద్రత కలిగిన నాయకుడు ఎవరనే విషయానికి వస్తే ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా. ఆయనక్కుం కేటగిరీ భద్రత కల్పించారు. ఈ వ్యవస్థలో దాదాపు 55 మంది భద్రతా సిబ్బంది, ఎన్‌ఎస్‌జి కమాండోలు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇరవై నాలుగు గంటల రక్షణ ఉన్నాయి.

# ఇస్రో పిఎస్ఎల్వి-సి62 ప్రయోగం విఫలం..

## 4వ దశలో కనిపించని రాకెట్ ఆచూకీ.. కారణం ఇదేనా?




శ్రీహరికోటలోని సతీష్ దవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ప్రయోగం విఫలమైంది. అన్వేష సహా 15 విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లిన పిఎస్ఎల్వి-సి62 రాకెట్ మూడు దశలను విజయవంతంగా కంప్లీట్ చేసుకొని నాలుగో దశలోకి చేరుకున్న తర్వాత సాంకేతిక సమస్య కారణంగా ఆచూకీ కోల్పోయింది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఈ వైఫల్యానికి గల కారణాలను అన్వేషిస్తున్నామని ఆయన తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటి వరకు 101 ప్రయోగాలను చేపట్టింది. ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్లలో అనేక రకాలు ఉన్నాయి. భూమి నుంచి అంతరిక్షంలోకి అవి ప్రయాణించే దూరం, కక్ష్యలోకి తీసుకెళ్లే ఉపగ్రహాల బరువును బట్టి ఆయా రాకెట్ల ప్రయోగాన్ని ఇస్రో చేపడుతుంది. అందులో పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్ 3, పిఎస్-ఎల్వి, జిఎస్ఎల్వి తరహా రాకెట్లను ఇస్రో ప్రయోగిస్తూ ఉంటుంది. అయితే పిఎస్ఎల్వి సీరిస్‌లో ఇప్పటివరకు 64 రాకెట్లను ఇస్రో ఉపయోగించగా వాటిలో కేవలం రెండు మాత్రమే విఫలమయ్యాయి. తాజాగా సోమవారం జరిగిన విఫల ప్రయోగంతో అది మూడుకు చేరింది. భారతదేశం అంతరిక్ష పరిశోధన కోసం ఒకప్పుడు రష్యా ఫ్రెంచ్ గయా లాంటి దేశాలపై ఆధారపడేది. మన దేశ అవసరాల కోసం అవసరమైన ఉపగ్రహాలను ఇతర దేశాల నుంచి ప్రయోగించేది. అలాంటిది 1970లో భారత్ సొంతంగా అంతరిక్ష పరిశోధన సంస్థను ఏర్పాటు చేసి పనులు పూర్తయిన తర్వాత 1975లో తొలి ప్రయోగం జరిగింది. ప్రారంభ దశలో అనేక వైఫల్యాలను చూసిన ఇస్రో ఆ తర్వాత అంచలంచలుగా సక్సెస్ రేట్ ను పెంచుకుంటూ వచ్చింది.. తొలినాలలో ఎస్ఎల్వి, ఎఎస్ఎల్వి రాకెట్లను రూపొందించి ప్రయోగాలు చేపట్టేది.. అందులో సక్సెస్ రేట్ అంతంతమాత్రంగా ఉండేది. ఆ తర్వాత పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌తయారుచేసి విఫలం అన్నది లేకుండా ప్రతి ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టడం మొదలు పెట్టింది. ఇస్రో చేపట్టే ప్రయోగాలలో 100% సక్సెస్ గ్యారంటీ అన్న పేరు పిఎస్ఎల్వి లాంచ్ వెహికల్‌కు ఉండేది.. అలాంటి పిఎస్ఎల్వి ఇటీవల వరుస వైఫల్యాలను ఎదుర్కొంటుంది. గతంలో జిఎస్ఎల్వి ప్రయోగం సక్సెస్ రేట్ అనుమానంగా ఉన్న సందర్భంలో చంద్రయాన్ లాంటి కీలక ప్రయోగాన్ని కూడా పిఎస్-ఎల్వి ద్వారానే ఇస్రో చేపట్టి సక్సెస్ కొట్టింది. నవంబర్లో చేపట్టిన పిఎస్ఎల్వి ప్రయోగం కూడా విఫలం కాగా తాజాగా సోమవారం జరిగిన పిఎస్-ఎల్వి-సి62 ప్రయోగం చివరి దశలో విఫలమైంది. సోమవారం ఇస్రో ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ప్రయోగం విఫలం కావడం ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆందోళన పెంచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 9 నిమిషాల తరువాత మూడు దశలు పూర్తి చేసుకున్న రాకెట్ నాలుగవ దశకు చేరుకుని సాంకేతిక లోపం కారణంగా ఆచూకీ మిస్సైంది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలకు ూూం జ62 ప్రయాణం తెలియలేదు.. శాటిలైట్ కమ్యూనికేషన్స్ కట్ ఆఫ్ అయింది. ఇంతలో మీడియా ముందుకు వచ్చిన ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్.. మొదటి మూడు దశలు సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకున్న రాకెట్ నాలుగో దశలో సాంకేతిక లోపం కారణంగా ఆచూకీ కోల్పోయిందని వివరించారు. దీంతో ప్రయోగం విఫలమైందని స్పష్టం చేశారు. అయితే ఈ ప్రయోగం విఫలం అవ్వడానికి గల కారణాలను ఇస్రో శాస్త్రవేత్తలు అన్వేషిస్తున్నారు. వైఫల్యానికి బంధించిన పూర్తి సమాచారం తిరిగి తెలియ జేస్తామని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. సక్సెస్ గ్యారంటీ అన్న పేరున్న పిఎస్ఎల్వి మూడో ఫెయిల్యూర్ శాస్త్రవేత్తలను కలవరపెడుతోంది. భవిష్యత్తులో గగన్యాన్ లాంటి కీలక ప్రయోగాలను చేపట్టనున్న నేపథ్యంలో ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తితే భారీ ప్రాజెక్టుల విజయంపై ప్రభావం పడే అవకాశం ఉందన్న అనుమానాలు పెరుగుతున్నాయి. ఇస్రో ఇలాంటి సమస్యలను ఎలా అధిగమిస్తుందో చూడాలి మరి.

# వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా ట్రంప్..

## వైరల్‌గా మారిన పోస్ట్..



మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. డెల్సీ రోడ్రిగ్జ్‌కు అమెరికా కూడా మద్దతు ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి సమయంలో ట్రంప్ ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ 'ది ట్రూత్‌'లో షేర్ చేసిన ఓ ఫొటో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ వికీపీడియాకు సంబంధించిన ఫొటో అది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు ట్రంప్ అని అందులో ఉంది. జనవరి 2026లో ఆయన బాధ్యతలు తీసుకున్నట్లుగా ఉంది. అయితే, మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. డెల్సీ రోడ్రిగ్జ్‌కు అమెరికా కూడా మద్దతు ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి సమయంలో ట్రంప్ ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది.


**అమెరికా మారణహెూమం..**

వెనెజువెలాపై సైనిక చర్య తప్పదని గత కొంత కాలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి మదురోను, ఆయన భార్యను కస్టడీలోకి తీసుకుంది. అమెరికా సైన్యం దాడుల్లో పెద్ద మొత్తంలో వెనెజువెలా, క్యూబన్ సైనికులు చనిపోయారు. వెనెజువెలా స్థానిక మీడియా కథనాల ప్రకారం.. అమెరికా దాడుల్లో 32 మంది క్యూబన్, 23 మంది వెనెజువెలా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 26 నుంచి 67 సంవత్సరాల వారు ఉన్నారు. ఇద్దరు కల్నల్స్, ఒక లెఫ్టినెంట్ కల్నల్ ఉన్నారు. చనిపోయిన క్యూబన్స్‌లో మదురో సెక్యూరిటీకి చెందిన వారే ఎక్కువగా ఉన్నారు.

**క్యూబాకు హెచ్చరిక..**

మదురోను అపహరించడాన్ని క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కనెల్ తీవ్రంగా తప్పుబట్టారు. అమెరికా తమ జోలికి వస్తే పరిస్థితి వేరేలా ఉంటుందని హెచ్చరించారు. క్యూబా అధ్యక్షుడి వ్యాఖ్యలపై ట్రంప్ ఫైర్ అయ్యారు. శనివారం క్యూబాకు అల్టిమేటం జారీ చేశారు. వైరం పక్కన పెట్టి రాజీకి రాకపోతే సైనిక చర్య తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన ట్రూత్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'వెనెజువెలా చమురు, నిధుల పైనే క్యూబా ఆధారపడి జీవిస్తోంది. ఇకపై వెనెజువెలా నుంచి క్యూబాకు చమురు, నిధులు అందవు. పరిస్థితి చేయి దాటకముందే రాజీకి రావటం ఉత్తమం' అని అన్నారు.

# పాఠశాలల సెలవులు పొడిగింపు.. ప్రభుత్వం కీలక ఉత్తర్వులు!



చలి వాతావరణం చిన్న పిల్లలపై జలుబు, జ్వరాలు, ఇతర ఇన్ఫెక్షన్లు వంటి ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను చూపుతుంది. ఫలితంగా అనేక రాష్ట్రాల్లో పాఠశాలలు ప్రస్తుతం మూసివేశారు. మరికొన్ని రాష్ట్రాల్లో పాఠశాల సమయాలు మార్చారు. అయితే పలు రాష్ట్రాలలో పాఠశాలలు.. ఉత్తరప్రదేశ్‌లో పెరుగుతున్న చలి, తీవ్రమైన చలిగాలుల కారణంగా అనేక జిల్లాల్లో శీతాకాల సెలవులు పొడిగించారు. ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలో, చలి, పొగమంచు కారణంగా 8వ తరగతి వరకు ఉన్న అన్ని బోర్డులలోని పాఠశాలలను జనవరి 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అప్పటి వరకు చలి తీవ్రత ఎక్కువ ఉంటే మరిన్ని సెలవులు పొడిగించే అవకాశం ఉందని తెలుస్తోంది. నోయిడాలోని పాఠశాలలు జనవరి 16న తిరిగి తెరుచుకుంటాయి. అదేవిధంగా ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో పాఠశాలలకు సెలవులు జనవరి 15న ముగుస్తాయి. సంభాల్ జిల్లాలో తీవ్రమైన చలి, దట్టమైన పొగమంచు, చలిగాలుల దృష్ట్యా, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ రాజేంద్ర పైసియా ఇటీవల నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఉన్న అన్ని విద్యా సంస్థలను జనవరి 14, 2026 వరకు మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఔరయ్యలో, నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఉన్న పాఠశా లలు కూడా 12వ తేదీ వరకు మూసివేశారు. అంటే ఇక్కడ మంగళవారం నుంచి స్కూల్స్ ఓపెన్ అవుతాయి.

**ఢిల్లీలో కూడా సెలవులు పొడిగింపు:**

ఇదిలా ఉంటే తీవ్రమైన చలి, దట్టమైన పొగమంచు కారణంగా, ఢిల్లీలోని పాఠశాలలు కూడా ప్రస్తుతానికి తిరిగి తెరుచుకోలేదు. నర్సరీ నుండి 8వ తరగతి వరకు పాఠశాలలు జనవరి 15 వరకు సెలవులను పొడిగించారు.. గతంలో ఈ సెలవులు జనవరి 8 వరకు ఉండేవి. పంజాబ్‌లోని పాఠశాలలు జనవరి 13 వరకు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అంటే పాఠశాలలు జనవరి 14న తిరిగి తెరుచుకుంటాయి. గతంలో సెలవులు జనవరి 7 వరకు ఉండేవి. కానీ ప్రతికూల వాతావరణం కారణంగా పొడిగించారు. చలి వాతావరణం చిన్న పిల్లలపై జలుబు, జ్వరాలు, ఇతర ఇన్ఫెక్షన్లు వంటి ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను చూపుతుంది. ఫలితంగా అనేక రాష్ట్రాల్లో పాఠశాలలు ప్రస్తుతం మూసివేశారు. మరికొన్ని రాష్ట్రాల్లో పాఠశాల సమయాలు మార్చారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, పంజాబ్‌లలో రాబోయే కొన్ని రోజులు దట్టమైన పొగమంచు, చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

## బిజినెస్ వాయిస్

# సంక్రాంతి పండక్కి ఊరెళ్లిన వారికి గుడ్‌న్యూస్..!

### తిరుగు ప్రయాణంలో స్పెషల్ ట్రైన్లు ఇవే!




సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. చర్లపల్లి నుండి కాకినాడ టౌన్, తిరుపతికి 2026 జనవరి 18, 19 తేదీలలో ఈ రైళ్లు నడుస్తాయి. ప్రయాణికుల సౌకర్యార్థం నల్గొండ, విజయవాడ, రాజమండ్రి, ఖమ్మం వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. ఇప్పటికే కొంతమంది సంక్రాంతి పండగ కోసం సొంతూర్లకు చేరిపోయారు. ఇంకా చాలా మంది వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే పండగ హడావిడి మొదలవ్వడంతో సౌత్ సెంట్రల్ రైల్వేస్ కూడా అందుకు తగ్గ ఏర్పాటు చేస్తోంది. సంక్రాంతి పండుగ సీజన్ కారణంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే వివిధ గమ్యస్థానాల మధ్య అదనపు ప్రత్యేక రైళ్లను నడపనుంది.

07480 చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ సోమవారం(19.01.2026) ఉదయం 10 గంటలు బయలుదేరి అదేరోజు రాత్రి 9.30 చేరుకుంటుంది.

07481 కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి సోమవారం (19.01.2026) రాత్రి 11.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.45 గంటలకు చేరుకుంటుంది.

07482 చర్లపల్లి నుంచి తిరుపతి ఆదివారం (18.01.2026) ఉదయం 4.00 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 7 గంటలకు చేరుకుంటుంది.

07483 తిరుపతి నుంచి చర్లపల్లి ఆదివారం (18.01.2026) రాత్రి 9.50 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.45 గంటలకు చేరుకుంటుంది.

07480/07481 చర్లపల్లి -- కాకినాడ టౌన్ -- చర్లపల్లి ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట రెండు దిశలలో స్టేషన్లలో ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్లలో ఫస్ట్ ఏసీ కమ్ సెకండ్ ఏసీ, ఏసీ 2 ఉంటాయి. టైర్, ఎసి3టైర్, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. 07482/07483 చర్లపల్లి -- తిరుపతి -- చర్లపల్లి ప్రత్యేక రైళ్లు జనగాం, కాజీపేట, వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, ఇరువైపులా శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్లలో ఫస్ట్ ఏసీ కమ్ సెకండ్ ఏసీ, ఏసీ 2 టైర్, ఏసీ 3 టైర్, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

### లేఆఫ్‌లో జాబ్ పోయినా?

# మీరు రిజైన్ చేసినా.. మీ పీఎఫ్ డబ్బుకు వడ్డీ వస్తుందా?

ఉద్యోగం మారినప్పుడు లేదా నిరుద్యోగంగా ఉన్నప్పుడు పీఎఫ్ వడ్డీ ఆగిపోతుందనే అపోహ ప్రబలంగా ఉంది. కానీ ఇది నిజం కాదు. మీ ఉద్యోగం మారినా, మూడు సంవత్సరాలు లావాదేవీలు లేకపోయినా పీఎఫ్ వడ్డీ కొనసాగుతుంది. 58 ఏళ్లు వచ్చే వరకు ఈపీఎఫ్ఓ మీ డిపాజిట్లపై వడ్డీని జమ చేస్తుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ అనిశ్చితి కొత్తేమీ కాదు. ఆర్థిక మాంద్యం, లే ఆఫ్‌లు లేదా మెరుగైన కెరీర్ అవకాశాల కోసం అన్వేషణ, ఉద్యోగాలు మార్చడం లేదా వారిని కోల్పోవడం అనేది ఒక సాధారణ విషయంగా మారింది. ఒక ఉద్యోగి నిరుద్యోగిగా మారినప్పుడు లేదా సుదీర్ఘ విరామం తీసుకున్నప్పుడు, వారి అతిపెద్ద ఆందోళన ఏంటంటే.. ఈ పొదుపులో అతి ముఖ్యమైన భాగం వారి ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీ వస్తుందా? ఆగిపోతుందా అని ఆలోచిస్తారు. సాధారణంగా జాబ్




పోయినా, మానేసిన పీఎఫ్ అకౌంట్‌లో డబ్బులు జమ కావు. దాంతో ప్రభుత్వం కూడా వడ్డీ జమ చేయదని అంతా భావిస్తారు. ఈ భయం చాలా మంది తమ మొత్తం పీఎఫ్ బ్యాలెన్స్‌ను తొందరపడి విత్‌డ్రా చేసుకుంటారు. ఇది వారి పదవీ విరమణ పొదుపుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ సాంకేతిక యుగంలో ఉద్యోగాలు వేగంగా మారుతున్నాయి, కొత్తది కనుగొనడానికి చాలా సంవత్సరాలు పట్టవచ్చు.

ఇంత క్లిష్ట సమయాల్లో పీఎఫ్ డబ్బు ఆశాకిరణాన్ని అందిస్తుంది. కానీ మూడు సంవత్సరాల తర్వాత వడ్డీ నిజంగా ఆగిపోతుందా? అంటే ఆగదు. నిజానికి మీరు మీ ఉద్యోగాన్ని వదిలేసిన తర్వాత కూడా మీ పీఎఫ్ ఖాతా డబ్బు సంపాదిస్తూనే ఉంటుంది. మూడు సంవత్సరాలు లావాదేవీలు జరగకపోతే వడ్డీ ఆగిపోతుంది అనే విస్తృతమైన అపోహ వాస్తవానికి పాత నియమాలు, అసంపూర్ణ సమాచార ఫలితం. ఈ నియమం పదవీ విరమణ చేసిన వ్యక్తుల కోసం వర్తిస్తుంది. మధ్యలో ఉద్యోగాలను వదిలివేసిన ఉద్యోగులకు వర్తించదు. మీరు మీ ఉద్యోగాన్ని కోల్పోయి, రాబోయే నాలుగైదు సంవత్సరాలు నిరుద్యోగిగా లేదా నిరుద్యోగిగా ఉన్నప్పటికీ, మీ పీఎఫ్ ఖాతాలోని డబ్బు పెరుగుతూనే ఉంటుంది. మీరు 58 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఇఎఫ్‌పీవో మీ డిపాజిట్లకు వడ్డీని జోడిస్తూనే ఉంటుంది.

# జనవరి 31 వరకే లాస్ట్ ఛాన్స్..

### ఈ సింపుల్ పని చేయకపోతే మీకు వచ్చే గ్యాస్ డబ్బులు బంద్.. ఏం చేయాలంటే..?

వంట గ్యాస్ వినియోగదారులకు ఆయిల్ కంపెనీలు అలర్ట్ జారీ చేశాయి. ఈ కేవైసీ గడువును జనవరి 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఆలోపు పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీలు అన్నీ నిలిచిపోనున్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ డబ్బులు మీ అకౌంట్లోకి రాకుండా నిలిచిపోతాయి. వంట గ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్. ఇకపై వంట గ్యాస్ అందుకోవాలంటే ఈకేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాల్సిందే. లేకపోతే గ్యాస్ సిలిండర్ అందుకోవడంలో అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే గ్యాస్ సబ్సిడీలు కట్ అవుతాయి. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌కు అందించే రాయితీ, తెలంగాణ ప్రభుత్వం అందించే రూ.500 సబ్సిడీ డబ్బులు కూడా నిలిచిపోతాయి. వీటితో పాటు సాధారణ వినియోగదారులు కూడా ఈకేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి. ఎప్పటినుంచో ఈ ప్రక్రియ కొనసాగుతుండగా.. జనవరి 31 వరకు గడువు పొడిగించారు. దీంతో వంటగ్యాస్ సిలిండర్ వినియోగదారులందరూ ఆ డెడ్ లైన్ లోపు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి.

**ఎలా చేసుకోవాలంటే..?**

మీకు గ్యాస్ అందించడానికి వచ్చే డెలివరీ బాయ్ దగ్గర బయోమెట్రిక్ మెషిన్ ఉంటుంది. అందులో మీ బయోమెట్రిక్ వివరాలు ఇచ్చే సరిపోతుంది. లేదా మీరు ఎక్కడైనా గ్యాస్ తీసుకున్నారో ఈ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి చేసుకోవచ్చు. లేదా గ్యాస్ కంపెనీల మొబైల్ యాప్స్, వెబ్‌సైట్ల ద్వారా కూడా ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చు. మీకు ఏమైనా అనుమానాలు ఉంటే **www.pmuy.gov.in/e-kyc.html** లేదా ఆయిల్ ఇండస్ట్రీ టోల్ ఫ్రీ నెంబర్ 18002333555ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు. గతంలో ఇందుకు ఇచ్చిన గడువు పూర్తవ్వడంతో జనవరి 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇంకా



చేసుకోనివారు ఉంటే వెంటనే చేసుకోవడం మంచిది. లేకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు నిలిచిపోవడం వల్ల నష్టపోవాల్సి ఉంటుంది.

**ఆధార్ బయోమెట్రిక్ ద్వారా ప్రాసెస్**

ఆధార్ బయోమెట్రిక్ బేస్డ్ ఈకేవైసీ ప్రాసెస్ ద్వారా గ్యాస్ వినియోగదారులు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలంగాణ వంట గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పి.వి మదన్ మోహన్ రావు తెలిపారు. కేంద్ర ఆయిల్ కంపెనీలు గతంలో ఇచ్చిన గడువు ముగిసిందని, ఇప్పుడు జనవరి 31 వరకు మాత్రమే అందుకు డెడ్ లైన్ ఉందని తెలిపారు. నాణ్యతలేని స్థానిక రబ్బర్ ట్యూబులను వాడటం వల్లనే గ్యాస్ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు ఐఎస్ఐ ముద్ర ఉన్న ట్యూబులను మత్రమే వాడాలని సూచించారు.

### బ్యాంకులను మించి..

# ఈ పోస్టాఫీస్ పథకాలతో మీ డబ్బు డబుల్..




ఆర్బీఐ రెపో రేట్లు తగ్గించడంతో బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గుముఖం పట్టనున్నాయి. ఒకవైపు బ్యాంక్ ఎఫ్డీల ఆదాయం తగ్గుతుంటే, మరోవైపు పోస్టాఫీసు పథకాలు మాత్రం 7 శాతం కంటే ఎక్కువ రాబడితో అద్భుతమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నాయి. మరి ఈ తరుణంలో సామాన్యులకు ఎక్కువ ఆదాయం ఎందులో వస్తుంది అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 0.25శాతం తగ్గించింది. ఈ ఏడాది వడ్డీ రేట్లను తగ్గించడం ఇది వరుసగా నాలుగోసారి. ఈ నిర్ణయం వల్ల బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆధారపడే ఇన్వెస్టర్ల ఆదాయం తగ్గనుంది. ఈ నేపథ్యంలో సురక్షితమైన, అధిక రాబడినిచ్చే చిన్న పొదుపు పథకాలు సామాన్యులకు వరంలా మారాయి. సాధారణంగా రెపో రేటు తగ్గితే బ్యాంకులు తమ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ రేట్లను కూడా తగ్గిస్తాయి. ఇప్పటికే ప్రధాన బ్యాంకులు తమ ఖీణ రేట్లను సవరించడం ప్రారంభించాయి. దీనివల్ల పొదుపుపై వచ్చే వడ్డీ ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

**పోస్టాఫీసు పథకాలు.. 7శాతం కంటే ఎక్కువ రాబడి**

బ్యాంక్ ఖీణలతో పోలిస్తే పోస్టాఫీసు పథకాలు ప్రస్తుతం అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. వీటిలో వడ్డీ రేట్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి సవరించబడతాయి. ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం, చాలా పథకాలు 7శాతం కంటే ఎక్కువ రాబడిని ఇస్తున్నాయి.

ప్రధాన పథకాలు - వడ్డీ రేట్లు
సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ - 8.2
సుకన్య సమృద్ధి యోజన - 8.2శాతం
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ - 7.7
కిసాన్ వికాస్ పత్ర - 7.5శాతం
మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ - 7.5శాతం
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ -- 7.5శాతం

పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి గల కారణాలు

**ప్రభుత్వ గ్యారెంటీ:** బ్యాంకుల కంటే పోస్టాఫీసు పథకాలకు కేంద్ర ప్రభుత్వం 100శాతం భద్రతను ఇస్తుంది. అంటే మీ పెట్టుబడికి ఎలాంటి నష్టం ఉండదు.

**సీనియర్ సిటిజన్లకు వరం:** 60 ఏళ్లు పైబడిన వారికి 8.2శాతం వడ్డీ లభించడం వల్ల పదవీ విరమణ చేసిన వారికి ఇది గొప్ప ఆదాయ వనరు.

**స్థిరమైన రాబడి:** మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా స్థిరమైన వడ్డీ లభిస్తుంది.

**పన్ను ప్రయోజనాలు:** చీూజ వంటి పథకాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. ప్రస్తుతం బ్యాంక్ ఖీణ రేట్లు తగ్గుతున్న తరుణంలో, గరిష్ట రాబడి కోసం పోస్టాఫీసు పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. వడ్డీ రేట్లు మరింత తగ్గకముందే మీ పెట్టుబడిని సురక్షితమైన మార్గాల్లో మళ్లించడానికి ఇదే సరైన సమయం.

# వెండి ధరలు ఢమాల్..

### సగానికి సగం తగ్గనున్న రేట్.. వారికి గొప్ప ఛాన్స్.. ?



గత కొంతకాలంగా వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు గట్టి షాక్ ఇస్తున్నాయి. అయితే మార్కెట్‌లో వెండి మెరుపులు ఒక్కసారిగా మాయం కాబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత ఏడాది ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన వెండి ధరలు.. రాబోయే మూడు నెలల్లో ఊహించని రీతిలో సగానికి పడిపోతాయని నిపుణులు అంటున్నారు. బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ఒక కీలక సమయం. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గత కొన్ని రోజులుగా వెండి ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అయితే ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, రాబోయే మూడు నెలల్లో వెండి ధరలు ఏకంగా సగానికి తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో వెండి ధర ఔన్సుకు 80 డాలర్ల స్థాయిని నిలబెట్టుకోవడంలో విఫలమైంది. డాలర్ బలోపేతం కావడం, పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడం వెండి ధరలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. గతంలో రికార్డు స్థాయిలో ఔన్సుకు 84 డాలర్ల మార్కును తాకిన వెండి, ఇప్పుడు క్రమంగా దిగివస్తోంది.

**40 డాలర్ల మార్కుకు వెండి?**

ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు వెండి మార్కెట్‌లో భారీ మార్పులు రాబోతున్నాయని హెచ్చరిస్తున్నారు. టీడీ సెక్యూరిటీస్‌లో సీనియర్ కమోడిటీ స్ట్రాటజిస్ట్ డేనియల్ గల్లీ, మార్చి వెండి ఫ్యూచర్స్ ధరలను విశ్లేషిస్తూ.. దీర్ఘకాలంలో వెండి ధర రూ.40 స్థాయికి పడిపోవచ్చని అంచనా వేశారు. మార్చి ఫ్యూచర్స్ మార్కెట్లో ప్రధాన బ్యాంకులు వెండిపై భారీగా షార్ట్ పొజిషన్లు తీసుకోవడం గమనార్హం. ధరలు తగ్గడం లక్ష్యంగా ఈ వ్యూహాలను అనుసరిస్తున్నారు.

**పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశమా?**

వెండి ధరలు భారీగా తగ్గితే, అది దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు గొప్ప అవకాశం కావచ్చు. తక్కువ ధరలో వెండిని కొనుగోలు చేసి భవిష్యత్తులో అధిక లాభాలు పొందే వీలుంటుంది. అయితే మార్కెట్ ప్రస్తుతం తీవ్ర అస్థిరతకు గురవుతున్నందున కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్..

# ఆ మూడు మ్యాచ్‌లకు నో ఎంట్రీ..



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించి నవీ ముంబయిలో జరగబోయే కొన్ని కీలక మ్యాచ్‌ల గురించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ వచ్చింది. స్థానిక ఎన్నికల కారణంగా మూడు రోజుల పాటు ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు కింద ఉన్నాయి. మహిళల క్రికెట్ అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఇది. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్న మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లోని మూడు మ్యాచ్‌లకు ప్రేక్షకులను అనుమతించకపోవచ్చు. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్, నవీ ముంబయి మున్సిపల్ ఎన్నికల కారణంగా భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ఈ నెల 15న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల విధుల్లో భారీ సంఖ్యలో పోలీసులు, భద్రతా సిబ్బంది పాల్గొనాల్సి ఉంటుంది. అదే సమయంలో నవీ ముంబయిలో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు కూడా షెడ్యూల్ అయి ఉన్నాయి. ఎన్నికల పోలింగ్ రోజు, దానికి ముందు రోజు భద్రత కల్పించడం పోలీసులకు సవాలుగా మారింది. దీంతో జనవరి 14, 15, 16 తేదీల్లో జరగాల్సిన మ్యాచ్‌లను ఖాళీ స్టేడియాల్లో నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

ప్రభావితమయ్యే మ్యాచ్‌లు ఇవే: బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, కింది మూడు మ్యాచ్‌లకు ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉండకపోవచ్చు:

జనవరి 14: ఢిల్లీ క్యాపిటల్స్ వం యూపీ వారియర్స్

జనవరి 15: ముంబయి ఇండియన్స్ వం యూపీ వారియర్స్ (పోలింగ్ రోజు)

జనవరి 16: గుజరాత్ జెయింట్స్ వం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

టికెట్ల విక్రయాలు నిలిపివేత: ప్రస్తుతం అధికారిక టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ మూడు తేదీలకు సంబంధించిన టికెట్ల విక్రయాలను నిలిపివేశారు. జనవరి 17న జరిగే డబుల్ హెడర్ మ్యాచ్‌లకు మాత్రం టికెట్లు అందుబాటులో ఉన్నాయి. అంటే 17వ తేదీ నుంచి మళ్లీ ప్రేక్షకులను అనుమతించే అవకాశం ఉంది.

బీసీసీఐ నిర్ణయం: షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు యథవిధిగా జరుగుతాయని, అయితే కేవలం ప్రేక్షకులను మాత్రమే నియంత్రించే అంశంపై చర్చిస్తున్నామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఎన్నికల తేదీలు ప్రకటించక ముందే డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ ఖరారు కావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రారంభ మ్యాచ్‌లకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చిన తరుణంలో, ఇలా ఖాళీ స్టేడియాల్లో మ్యాచ్‌లు జరగడం ఫ్యాన్స్‌కు ఒకింత నిరాశ కలిగించే విషయమే. ఈ సీజన్ మొదటి దశ మ్యాచ్‌లు నవీ ముంబయిలో ముగిసిన తర్వాత, మిగిలిన మ్యాచ్‌లు, ఫైనల్ వడోదరలో జరగనున్నాయి. వడోదర షెడ్యూల్‌లో ప్రస్తుతానికి ఎటువంటి మార్పులు లేవు.

# సుందర్ ఔట్.. గంభీర్ 2వ శిష్యుడు ఇన్..

## రెండో వన్డేలోనూ తెలుగబ్బాయికి మొండిచేయి..?



భారత్ వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా దూరం కావడంతో యువ సంచలనం ఆయుష్ బదోనీకి తొలిసారి జాతీయ జట్టులో పిలుపు లభించింది. ఈ మ్యాచ్ తో అరంగేట్రం చేనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియాకు గాయాల బెడద తప్పడం లేదు. తొలి వన్డేలో అద్భుత విజయం సాధించిన ఉత్సాహంలో ఉన్న భారత్‌కు వాషింగ్టన్ సుందర్ గాయం రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పక్కటెముకల నొప్పితో ఆయన సిరీస్ మొత్తానికి దూరం కాగా, ఆయన స్థానంలో ఢిల్లీ బ్యాటర్ ఆయుష్ బదోనీని ఎంపిక చేశారు. బుధవారం రాజ్‌కోట్‌లో జరిగే రెండో వన్డేలో బదోనీ అరంగేట్రం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే రిషబ్ పంత్ సైడ్ స్ట్రెయిన్ కారణంగా సిరీస్‌కు దూరం కాగా, ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ కూడా అదే బాటలో నడిచాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తున్న సమయంలో సుందర్ ఎడమ పక్కటెముకల భాగంలో అసౌకర్యానికి గురయ్యాడు. ఆ తర్వాత ఆయన బ్యాటింగ్ చేసినప్పటికీ, గాయం తీవ్రత దృష్ట్యా వైద్య బృందం ఆయనకు విశ్రాంతిని ప్రకటించింది. ఆయుష్ బదోనీకి లక్కీ ఛాన్స్.. సుందర్ స్థానంలో ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న ఆయుష్ బదోనీని సెలెక్టర్లు ఎంపిక చేశారు. బదోనీ కేవలం బ్యాటరే కాకుండా ఆఫ్ స్పిన్ కూడా వేయగలడు. దీంతో ఆల్‌రౌండర్ కోటాలో ఆయన తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా మిడిల్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం బదోనీకి అదనపు బలం.

**బౌలింగ్ విభాగంలో మార్పులు?**

రెండో వన్డేలో భారత బౌలింగ్ విభాగంలో కూడా కొన్ని మార్పులు ఉండవచ్చు. తొలి వన్డేలో అర్ష్‌దీప్ సింగ్ వికెట్లు తీయడంలో తడబడటంతో, రాజ్‌కోట్ పిచ్ పరిస్థితిని బట్టి ప్రసిద్ధ్ కృష్ణ లేదా మరేదైనా ప్రత్యామ్నాయాన్ని యాజమాన్యం ఆలోచిస్తోంది. అయితే అర్ష్‌దీప్‌కు మరో అవకాశం ఇచ్చేందుకే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొగ్గు చూపే ఛాన్స్ ఉంది.

**సిరీస్ విజయంపై కన్ను..**

తొలి వన్డేలో విరాట్ కోహ్లీ (93) అద్భుత ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి 1-0 ఆధిక్యంలో ఉంది. రాజ్‌కోట్‌లో జరగబోయే రెండో మ్యాచ్‌లో గెలిస్తే ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. మరోవైపు కివీస్ జట్టు సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది.

**భారత తుది జట్టు (అంచనా):** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, ఆయుష్ బదోనీ/నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్.

క్రీడా వాయిస్

### వామ్మో.. వైభవ్ సూర్యవంశీ

# మాములోడు కాదు భయ్యో..

## ఒకే దెబ్బకు కోహ్లీ, గిల్ రికార్డులు క్లోజ్..?



ప్రస్తుతం ఎక్కడ చూసినా, ఐపీఎల్ సంచలనం 14 ఏళ్ల టీమిండియా బుడ్డోడు వైభవ్ సూర్యవంశీ పేరు వినిపిస్తోంది. ఇప్పటికే దేశవాళీతోపాటు అండర్ 19లోనూ దంచి కొడుతోన్న వైభవ్.. ఒకే దెబ్బకు విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్ రికార్డులపై కన్నేశాడు. భారత క్రికెట్‌లో మరో అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దిగ్గజాల దృష్టిని ఆకర్షిస్తున్నాడు బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ. ప్రస్తుతం జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లలో పరుగుల వరద పారిస్తున్న ఈ యువ ఆటగాడు, త్వరలో జరగనున్న ఖ19 వరల్డ్ కప్ 2026లో టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పేరిట ఉన్న భారీ రికార్డులను తుడిచిపెట్టేందుకు సిద్ధమయ్యాడు.కోహ్లీ రికార్డుకు అడుగు దూరంలో.. యూత్ వన్డే కెరీర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో వైభవ్ వేగంగా దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచ్‌ల్లోనే 973 పరుగులు సాధించాడు. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన ఖ19 కెరీర్‌లో మొత్తం 978 పరుగులు చేశాడు. అంటే, వైభవ్ మరో 6 పరుగులు చేస్తే చాలు, కోహ్లీ రికార్డును అధిగమించి ముందుకు వెళ్తాడు.

**గిల్ రికార్డు కూడా ప్రమాదంలోనే..!**

కేవలం కోహ్లీ మాత్రమే కాదు, ప్రస్తుత టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ రికార్డు కూడా వైభవ్ టార్గెట్‌లో ఉంది. గిల్ తన ఖ19 వన్డే కెరీర్‌లో 1149 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఫామ్ చూస్తుంటే, రాబోయే అండర్-19 ప్రపంచ కప్‌లోనే ఈ మార్కును సులువుగా దాటే అవకాశం కనిపిస్తోంది.

**రికార్డుల వీరుడు వైభవ్:**

**అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ:** ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి, రిషబ్ పంత్ (18 బంతుల్లో) రికార్డును బద్దలు కొట్టాడు.

**అతి పిన్న వయసులో సెంచరీ:** కేవలం 13 ఏళ్ల వయసులోనే యూత్ వన్డేల్లో సెంచరీ చేసిన రికార్డు వైభవ్ సొంతం.?

**సిక్సర్ల కింగ్:** యూత్ వన్డేల్లో అత్యధికంగా 80కి పైగా సిక్సర్లు బాదిన రికార్డు కూడా ఈ చిన్నారి ఆటగాడి ఖాతాలోనే ఉంది.?రాబోయే ఖ19 వరల్డ్ కప్‌లో వైభవ్ సూర్యవంశీ ఏ రేంజ్‌లో చెలరేగుతాడో అని క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. తన పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు నిద్రలేకుండా చేస్తున్న ఈ 'వండర్ కిడ్ భవిష్యత్తులో భారత సీనియర్ జట్టులో కూడా సంచలనం సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఆస్ట్రేలియాలో రిజ్వాన్‌కు భారీ అవమానం..

## జిడ్డు బ్యాటింగ్ చూసి తట్టుకోలేక కెప్టెన్ ఏం చేశాడంటే?

బిగ్ బాష్ లీగ్ 2025-26 సీజన్‌లో ఒక అనూహ్య ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ మొహమ్మద్ రిజ్వాన్‌ను మెల్బోర్న్ రెనెగేడ్స్ కెప్టెన్ విల్ సదర్లాండ్ మధ్యలోనే 'రిటైర్డ్ అవుట్‌గా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. టీ20 క్రికెట్ చరిత్రలో ఇలాంటి నిర్ణయాలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. కాగా, మహ్మద్ రిజ్వాన్ ఇప్పటికే పాకిస్తాన్ టీ20 జట్టుకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో సోమవారం సిడ్నీ థండర్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. మెల్బోర్న్ రెనెగేడ్స్ తరపున ఆడుతున్న పాకిస్థాన్ స్టార్ మొహమ్మద్ రిజ్వాన్‌ను, అతని నెమ్మదైన బ్యాటింగ్ కారణంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ ఇన్నింగ్స్ మధ్యలోనే వెనక్కి పిలిపించారు. దీంతో బీబీఎల్ చరిత్రలో 'రిటైర్డ్ అవుట్ల అయిన తొలి విదేశీ ఆటగాడిగా రిజ్వాన్ నిలిచాడు.సిడ్నీ థండర్‌తో జరిగిన ఈ పోరులో మెల్బోర్న్ రెనెగేడ్స్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన మొహమ్మద్ రిజ్వాన్ క్రీజులో పాతుకుపోయినప్పటికీ, ఆశించిన స్థాయిలో పరుగులు రాబట్టలేకపోయాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో భారీ షాట్లు ఆడాల్సిన సమయంలో రిజ్వాన్ సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఆయన 23 బంతుల్లో కేవలం 26 పరుగులు (2 ఫోర్లు, 1 సిక్సర్) మాత్రమే చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 113 దగ్గరే ఆగిపోవడంతో, స్కోరు బోర్డు వేగం తగ్గింది.

**18వ ఓవర్లో హై డ్రామా..**

ఇన్నింగ్స్ 18 ఓవర్లు ముగిసే సమయానికి మెల్బోర్న్ జట్టు 154/5 స్కోరుతో ఉంది. ఇన్నింగ్స్ ముగియడానికి ఇంకా 12 బంతులు మాత్రమే మిగిలి ఉండటంతో, భారీ హిట్టర్లు అవసరమని కెప్టెన్ విల్ సదర్లాండ్ భావించారు. డగౌట్ నుంచి సిగ్నల్ రావడంతో, రిజ్వాన్ ఎటువంటి గాయం లేకపోయినప్పటికీ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారం దీనిని 'రిటైర్డ్ అవుట్‌గా పరిగణిస్తారు.

**బెడిసికొట్టిన వ్యూహం..**

రిజ్వాన్ స్థానంలో స్వయంగా కెప్టెన్ విల్ సదర్లాండ్ క్రీజులోకి వచ్చాడు. అయితే ఈ మాస్టర్ ప్లాన్ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సదర్లాండ్ ఎదుర్కొన్న మొదటి బంతికే రన్ అవుట్ అయి పెవిలియన్ చేరాడు. చివరి రెండు ఓవర్లలో రెనెగేడ్స్ జట్టు కేవలం 16 పరుగులు మాత్రమే జోడించగలిగింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. పాక్ ఆల్ రౌండర్ హసన్ ఖాన్ (31 బంతుల్లో 46) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో మొహమ్మద్ రిజ్వాన్ ప్రదర్శన నిరాశాజనకంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో ఆయన కేవలం 167 పరుగులు మాత్రమే చేశాడు. ఆయన ఓవరాల్ స్ట్రైక్ రేట్ 101 గా ఉండటం టీ20 ఫార్మాట్‌లో ఆందోళన కలిగించే అంశం. పాకిస్థాన్ వైట్ బాల్ కెప్టెన్ అయిన రిజ్వాన్‌ను ఇలా మధ్యలోనే వెనక్కి పిలిపించడం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. గతంలో ఐపీఎల్‌లో రవిచంద్రన్ అశ్విన్ ఇలాంటి సాహసం చేయగా, ఇప్పుడు బీబీఎల్‌లో రిజ్వాన్ రూపంలో మరో ఉదాహరణ కనిపిస్తోంది. జట్టు ప్రయోజనాల కోసం ఆటగాళ్లను రిటైర్డ్ అవుట్ చేయడం ఆధునిక క్రికెట్‌లో ఒక వ్యూహంగా మారుతోంది.



## వడోదర సాక్షిగా రోహిత్‌కు

# ఇచ్చిపడేసిన విరాట్ కోహ్లీ..

**అసలు మ్యాటర్ ఏంటంటే?**

విరాట్ కోహ్లీ నంబర్ వన్ వన్డే బ్యాట్స్ మన్ గా అవతరించడం ఖాయం. వడోదర వన్డేలో రోహిత్ శర్మ వైఫల్యం, విరాట్ కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్ దీనికి కారణాలు. బుధవారం ఐసీసీ తాజా ర్యాంకింగ్స్ విడుదల కానున్నాయి. వన్డే ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ విధ్వంసం సృష్టిస్తున్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ అతను పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. అతని విస్ఫోటక ఫామ్ ఆధారంగా, అతను ఇప్పుడు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 బ్యాట్స్‌మన్‌గా అవతరించడం ఖాయం. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో రోహిత్ శర్మ వైఫల్యం, విరాట్ కోహ్లీ విజయం వన్డే ర్యాంకింగ్‌లను గణనీయంగా మార్చాయి. న్యూజిలాండ్‌పై విరాట్ కోహ్లీ 93 పరుగులు చేయడంతో, అతని నంబర్ 1 వన్డే బ్యాట్స్‌మన్ హోదా దాదాపుగా ఖాయమైంది. తాజా ఐసీసీ వన్డే ర్యాంకింగ్‌లు బుధవారం విడుదల కానున్నాయి.

**విరాట్, రోహిత్ మధ్య చాలా తక్కువ తేడా..**


విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ నంబర్ వన్ స్థానంలో, విరాట్ రెండవ స్థానంలో ఉన్నారు. రోహిత్ శర్మ రేటింగ్ 781 పాయింట్లు, విరాట్ కోహ్లీ 773 పాయింట్లుగా ఉంది. ఇద్దరి మధ్య తేడా కేవలం 8 పాయింట్లు మాత్రమే. ఇప్పుడు విరాట్ కోహ్లీ మరో యాభైకి పైగా స్కోరు సాధించాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ విఫలమైనందున, విరాట్ అతన్ని అధిగమించడం ఖాయం. అంటే, బుధవారం రాజ్‌కోట్ వన్డేలో విరాట్ కోహ్లీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అతను ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్ అవుతాడు.

**విరాట్ కోహ్లీ 5 సంవత్సరాల తర్వాత నంబర్ 1 అవుతాడు..**

విరాట్ కోహ్లీ గురించి చెప్పాలంటే, ఈ ఆటగాడు దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత నంబర్ 1 ర్యాంకింగ్‌ను ఆక్రమించనున్నాడు. విరాట్ కోహ్లీ చివరిసారిగా 2021లో నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించాడు. ఆ తర్వాత బాబర్ అజామ్ అతని స్థానంలో నిలిచాడు. 2022లో, అతను టాప్ 10 నుంచి నిష్క్రమించాడు. అయితే, విరాట్ పునరాగమనం 2023లో ప్రారంభమైంది. 2025 చివరి నాటికి, విరాట్ నంబర్ 2 ర్యాంకింగ్‌ను సాధించాడు. ఇప్పుడు రోహిత్ శర్మను అధిగమించడానికి సిద్ధంగా ఉన్నాడు.

**విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్..**

విరాట్ కోహ్లీ పరుగుల యంత్రంగా మారాడు. తన చివరి ఏడు లిస్ట్ ఏ మ్యాచ్‌లలో, అతను యాభైకి పైగా స్కోర్లు సాధించాడు. వాటిలో మూడ సెంచరీలు, నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి. కోహ్లీ ఈ రేటుతో పరుగులు చేయడం కొనసాగిస్తే, అతన్ని నంబర్ 1 స్థానం నుంచి తొలగించడం కష్టం. అయితే, విరాట్ కోహ్లీ రాజ్‌కోట్‌లో యాభైకి పైగా స్కోర్లు చేయడం కొనసాగించాలని కోరుకుంటాడు. ఎందుకంటే, అతను వన్డేల్లో వరుసగా ఐదు యాభైకి పైగా స్కోర్లు ఎప్పుడూ చేయలేదు. న్యూజిలాండ్‌తో జరిగే రెండవ వన్డేలో అతను ఈ ఘనతను సాధించగలడు.




# ఆ మెగాస్టార్‌ను మళ్లీ చూశా.. బాస్ రఫ్ఫాడించారు..

## 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూసిన టాలీవుడ్ హీరో

మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మెగా మూవీకి బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. సామాన్య ప్రేక్షకులతో పాటు హీరోలు కూడా ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వర ప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ఇవాళ (జనవరి 12) ఈ మెగా మూవీథియేటర్లలో అడుగు పెట్టింది. ప్రీమియర్స్ షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటికే రికార్డుల వేట మొదలు పెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ ఈ మెగా మూవీకి భారీ వసూళ్లు వస్తున్నాయని తెలుస్తోంది. అనిల్ రావిపూడి తెరకెక్కించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార హీరోయిన్ గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ మెగా మూవీని నిర్మించారు. కాగా సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా మన శంకరవరప్రసాద్ సినిమాను వీక్షిస్తున్నాను. కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్లకు వెళ్లి మెగా మూవీని ఆస్వాదిస్తున్నారు. అనంతరం ఆ విశేషాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మన శంకరవరప్రసాద్ గారు సినిమాను చూశారు. అనంతరం ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'ఆ స్వాగ్ .. స్టైలూ .. ఆ టైమింగు ..మళ్లీ చూసాం.. నిన్న రాత్రి ఇవన్నీ ఇంతలా ఉంటుంది అని తెలియక నార్మల్‌గా థియేటర్లోకి వెళ్లాం.. ఇప్పుడు పక్కా ప్లాన్డ్‌గా పేపర్స్ తో వెళ్దాం.. అనిల్ రావిపూడి అన్నా.. చిరంజీవి.. వెంకీ మామ సార్ ఆ ఇంటర్వెల్ షాట్.. రఫ్ఫాడించారు' అని రాసుకొచ్చాడు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతంఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# సుప్రీం కోర్టుకు చేరిన జన నాయగన్ సినిమా వివాదం..



కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీప్రియులను అలరించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. దీంతో ఆయన సినిమాలకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే విజయ నటించిన చివరి సినిమా జన నాయగన్. ఇది ఆయన ఆఖరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. అంతా సవ్యంగా జరిగి ఉంటే.. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈసినిమా విడుదల కావాల్సి ఉంది. సినిమా విడుదలకు అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి. ముందస్తు బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయి. కానీ చివరి దశలో 'జన నాయగన్ణ సెన్సార్ సమస్యను ఎదుర్కొంది. సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంతో సినిమా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరుకుంది. జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ నిర్మాతలు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిర్వహించిన సింగిల్ జడ్జి బెంచ్ సెన్సార్ బోర్డును సర్టిఫికేట్ జారీ చేయాలని ఆదేశించింది. అయితే, కొన్ని గంటల తర్వాత, మద్రాస్ హైకోర్టు స్వయంగా ఈ ఉత్తర్వుపై స్టే విధించింది. పిటిషన్ పై సరైన విచారణ జరపకుండానే ఈ ఉత్తర్వు జారీ అయిందని హైకోర్టు పేర్కొంది. దీంతో విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఇక ఇప్పుడు నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. 'జన నాయగన్ణ సినిమా రాజకీయ కథతో కూడుకున్నదని అంటున్నారు. విజయ్ స్వయంగా సినిమాలను వదిలి రాజకీయాల వైపు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలో విజయ్ పై రాజకీయ కుట్రలో భాగంగా 'జన నాయగన్ణ సినిమాను కలవరపెడుతున్నారని అంటున్నారు. జన నాయగన్ సినిమా విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




# ట్యాగ్ చేసినందుకు హత్య..

## ఆసక్తికరంగా శోభిత ధూళిపాళ్ల చీకటిలో ట్రైలర్..



చాలా కాలం తర్వాత సినిమాల్లో యాక్టివ్ అయ్యింది హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల. నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమె నటిస్తోన్న లేటెస్ట్ మూవీ చీకటిలో. ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ రిలీజ్ చేయగా ఆకట్టుకుంటుంది. ఇంతకీ ఈ ట్రైలర్ లో ఏముందో తెలుసుకుందామా. దాదాపు నాలుగేళ్ల తర్వాత తిరిగి టాలీవుడ్ సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది శోభితా ధూళిపాళ్ల. మేజర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఆమె.. ఇప్పుడు ఆమె చీకటిలో సినిమాలో చేస్తుంది. కిరాక్ పార్టీ, తిమ్మరసు వంటి సినిమాలను తెరకెక్కించిన శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నేరుగా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. తాజాగా విడుదలైన ట్రైలర్ గమనిస్తే.. చేసే పని నచ్చక కొత్తగా పోస్ట్ కాడ్ పెట్టి చీకట్లో అంటూ అసలైన క్రైమ్ స్టోరీలను ఈ ప్రపంచానికి చెబుతుంటుంది శోభితా. నగరంలో జరిగిన హత్య కేసు చివరకు ఆమెపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గోదావరి జిల్లాలో లాస్ట్ 20 ఏళ్లలో జరిగిన హత్య కేసులను ఆధారంగా చేసుకుని ఈ హత్యలకు ఏమైనా సంబంధం ఉందా అనే విషయాలపై పోడ్ కాస్టులో వివరిస్తుంది. నగరంలో జరిగన హత్యకు గోదావరి జిల్లాలో వరుస హత్యలకు చేసింది ఒకరేనా.. ? కిల్లర్ హత్యలు ఎందుకు చేస్తున్నాడు అనే విషయాలు తెలియాలంటే జనవరి 23 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబోయే చీకటిలో సినిమాను చూడాల్సిందే. చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు రాబోతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్ అదిరిపోయింది. ఇందులో శోభిత యాక్టింగ్ ఆకట్టుకుంటుంది. ఇందులోని రూల్ మంచి ఇంపాక్ట్ చూపించేలా ఉంది. క్రైమ్, సస్పెన్స్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమా శోభితాకు మంచి క్రేజ్ తీసుకువచ్చేలా కనిపిస్తుంది.

# పండుగ అందం అంతా ఈ బ్యూటీలోనే,,

## లంగావోణీలో ఎంత బాగుందో కదా..



అందాల ముద్దుగుమ్మ ఆషికా రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండుగ అందం అంతా ఈ బ్యూటీలో కనిపిస్తుంది. లంగా వోణీల అచ్చం తెలుగు అమ్మాయిలా రెడీ తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది. ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com